# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 29, జూన్ 2026 | 16 పేజీలు




## రాష్ట్రంలో మహిళ సంఘాలకు రైస్ మిల్లులు

**త్వరలో నేలకొండపల్లి మండలంలో లాంచనంగా ప్రారంభిస్తాం**

**ఇందిరమ్మ ఇళ్లు మూడు, నాల్గవ విడత కూడ ఇస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి**

నేలకొండపల్లి, ప్రభాతవార్త

16వ పేజీలో...



**రూటు మార్చిన మట్కా కేటుగాళ్లు..**

**వాట్సాప్ ద్వారా నిర్వహణ..**

**పోలీసులకు సవాలుగా మారిన ఆన్‌లైన్ మట్కా..**

## జోరుగా ఆన్‌లైన్..

# మట్కా దందా

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాన్ని కుదిపేస్తున్న ఆన్‌లైన్ మట్కా వ్యవహారంపై సమగ్ర కథనం. కొత్తగూడెంలో డిజిటల్ 'మట్కా' మాయా జాలం.. స్క్రీన్ వెనుక సాగుతున్న 'పదికి వెయ్యి' దందా! ఒకప్పుడు సందు చివరనో, టీ కొట్టు వెనుకో రహస్యంగా స్లిప్పులు రాస్తూ కనిపించే మట్కా జూదం, ఇప్పుడు మట్కా కేటుగాళ్లు రూటు మార్చారు. గతంలో రహస్య ప్రాంతాల్లో గుసగుసలుగా సాగిన ఈ జూదం, ఇప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకుని 'ఆన్‌లైన్' రూపం దాల్చింది. పోలీసుల నిఘా కళ్లు కప్పి, ఎవరికీ అనుమానం రాకుండా వాట్సాప్ వేదికగా ఈ దందాను యథేచ్ఛగా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



పోలీసుల లాఠీలకు భయపడి, స్టేషన్ల చుట్టూ తిరగలేక మట్కా కేటుగాళ్లు తమ రూటు మార్చారు. సమాజంలో ఇన్‌స్టంట్‌గా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకుని, టెక్నాలజీని వాడుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆన్‌లైన్ మట్కా దందా విస్తరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

**గంగా హుస్సేన్ బస్తి కేంద్రంగా దందా అనే ఆరోపణలు**

కొత్తగూడెం పట్టణంలోని గంగా హుస్సేన్ బస్తి ప్రస్తుతం ఈ ఆన్‌లైన్ మట్కా దందాకు ప్రధాన కేంద్రంగా మారినట్లు నమ్మదగిన వర్గాల సమాచారం. స్థానికుల కథనం ప్రకారం.. ఈ బస్తి కేంద్రంగా కొందరు వ్యక్తులు మొత్తం నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

2వ పేజీలో...

**రెండు లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని అంచనా**

**సభా వేదిక మీద నుండే రైతు భరోసా నిధుల విడుదల**

**సభాస్థలిని పరిశీలించిన ముగ్గురు మంత్రులు**

**ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా యంత్రాంగం**

**రైతు మేళాకు 150 స్టాల్స్ ఏర్పాటు**

**రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం**

**వర్షం కారణంగా సభ నిర్వహణపై ఆందోళన**



2వ పేజీలో...

## రేపే సీఎం రైతు ఆశీర్వాద ..

# బహిరంగ సభ

ఖమ్మం బ్యూరో ,ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించే రైతు ఆశీర్వాద సభకు పూర్తి ఏర్పాట్లు జరిగాయి. 150 ఎకరాల స్థలంలో 2 లక్షల మందిప్రజలతో నిర్వహించే ఈ సభ విజయవంతానికి జిల్లా యంత్రాంగం గత వారం రోజులుగా కృషి చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు అధిక సంఖ్యలో హాజరయ్యే ఈ సభను విజయవంతం చేసేందుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క విశేషంగా కృషి చేస్తున్నారు. మరోవైపు జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు సైతం ఆదివారం సభాస్థలిని పరిశీలించి ,ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా రైతులను, మహిళలను, కాంగ్రెస్ కార్యకర్తలను తరలించే పనులు ముమ్మరంగా




## మద్యం మాఫియా..

# బరితెగింపు

### పేట్రేగిపోతున్న బెల్ట్ దుకాణాలు

**అధిక ధరలతో పేదల శ్రమదోపిడి**

**ప్రతీ 50 మంది జనాభాకి రెండు షాపులు**

**వేల సంఖ్యలో విస్తరించిన అక్రమ అడ్డాలు**

**తెలంగాణా సర్కార్ నిబంధనల అమలు లేదిక్కడ**

**నియంత్రణకు రూళ్ళెన్నున్నా ఫలితం శూన్యం**

**ఆబ్కారీ చట్టాన్ని అమలుచేయాల్సిన వారే గుడ్లప్పగించారు**

**లైసెన్స్ హోల్డర్ల అక్రమ రవాణా**

**సందుసందునా అనాధరైజ్డ్ సేల్స్**

**కోర్టులో రిట్ కి సిద్ధపడుతున్న బాధితులు**

అశ్వారావుపేటప్రభాతవార్త : అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం మాఫియా పేట్రేగిపోతున్నది. ప్రధానంగా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో కొందరు లైసెన్స్ హోల్డర్లు బరితెగించి నిబంధనలకు విరుద్ధంగా లిక్కర్ రవాణా చేస్తూ వేలాది బెల్ట్ షాపులను నడుపుతున్నారు. ప్రతీ 50మంది జనాభాకు.,గరిష్ఠంగా 2నుంచి 3 గొలుసుకట్టు అడ్డాలు పేదల జీవితాలను నిలువునా కాల్చేస్తున్నాయి. ఆ ధరలకు అడ్డూ అదుపూ లేదు. వీళ్ళు ఎంత పెడితే అంతా కట్టి తాగాల్సిందే. లిక్కర్ సిండికేట్ల నియంత పాలన సమాజ సౌభాగ్యాన్ని దహించివేస్తున్నది. ప్రభుత్వ ఆమోదం పొందిన దుకాణాలెన్నీ..,అడుగడుగునా పురుకొసతో నిర్భీతిగా మద్యం బాటిళ్ళు వేళ్ళాడదీస్తున్న వ్యాపార కేంద్రాలెన్ని. ఒక్కసారి బయటకు వెళ్ళి గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. బడీలేదు గుడీ లేదు..,ఎక్కడపడితే అక్కడ ఏ సమయంలోనైనా సరే లిక్కర్ ఏరులై పారుతున్నది. దీనికంటూ ఓ నియంత్రణ లేదు.

2వ పేజీలో...

# మద్యం మాఫియా బరితెగింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధిత ఆబ్కారీ శాఖ.., కళ్ళున్నా ఈ అకృత్యాలు కనిపించకుండా మందపాటి గుడ్డను అడ్డంగా చుట్టేసుకుని..తమకేం కనిపించడం లేదన్నట్లు దొంగ నిద్ర నటిస్తున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తూనే ఉన్నా.. సామాన్య మద్యం ప్రియుల నిరంతర నిత్యఘోష యదాతథం. 2026/2027 తెలంగాణా మద్యం పాలసీలోనూ ఈ బెల్ట్‌దుకాణాల బెడదని కట్టడి చేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఆరాటపడింది. అందుకోసం అనేక రూల్స్‌ని పొందుపరిచింది. కానీ కట్టడి సంగతి దేవుడెరుగు విచ్చలవిడితనం మితిమీరింది. పట్టపగలే అదే ఆథరైజ్డ్ వ్యాపారులు అనాథారైజ్డ్‌గా ఏమాత్రం కనీస భయం లేకుండా తమ ప్రైవేటు వాహనాల్లో గ్రామాలకు తరలించేసి., దొంగ వ్యాపారాన్ని సాగించేస్తున్నా రంటే అసలిక్కడ ఎక్సయిజ్ శాఖ ఉన్నదా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

**బెల్ట్ షాపుల్ని కట్టడిచేయండి : ప్రభుత్వ నిబంధన స్పష్టం**

తెలంగాణా ఆబ్కారీ చట్టం 17/1968 లోని మొదటి 7 ఛాప్టర్లూ చెబుతున్నదేమంటే..,ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందబడిన లిక్కర్ దుకాణాల్లో మాత్రమే సేల్స్ ఉండాలని.,దొంగ దిగుమతులు, లేదా ఎగుమతుల విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖ వారే పూర్తిస్థాయి పర్యవేక్షణ ద్వారా నియంత్రించాలని, ఆ ఆబ్కారీ కనుక ఈ విషయంలో విఫలమైతే ఈ అధికారులమీద కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని. అంతే కాదు తాజా ప్రభుత్వ నిబంధనల్లోనూ పగడ్బందీగా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. బెల్ట్ దుకాణాల నియంత్రణకు ఆబ్కారీ సిఐ,ఎస్ఐ, ఇతర అధికారులు నిరంతరం రైడ్స్‌చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. ఈవిషయంలో విఫలమైతేకనుక అధికారులమీద క్రమశిక్షణా చర్యలు అవసరమైతే సస్పెన్షన్‌కి కూడా వెనుకాడొద్దన్నారు. లైసెన్స్డ్ లిక్కర్ దుకాణాలతో బాటు అనుబంధ వ్యాపారాలు (సర్రోగేట్ ఔట్‌లెట్స్) ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరాదని.,ఇలాటి అడ్డాలకు ఎవరైతే లైసెన్స్‌హోల్డర్లు తమ మద్యాన్ని సరఫరా చేస్తున్నారో.,దాన్ని గుర్తించి ఆయా ఆథరైజ్డ్ దుకాణాలపై చట్టపరిధిలో చర్యలు అనివార్యమన్నారు. అనుమతి లేని మద్యం విక్రయాల నియంత్రణకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌నీ ఏర్పాటు చేశారు. వీరు మెరుపు దాడులు చేసి చీకటివ్యాపారాన్ని అడ్డుకోవాల్సి ఉంటుంది. నిరంతర నిఘా కోసం అవసరమైన ప్రాంతాల్లో సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆబ్కారీకి సలహా అధికారికంగా ఇచ్చింది. అన్నట్లు చెప్పడం మరిచాం. గత ఏడాది చివర్లో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు మంత్రి డి శ్రీధర్‌బాబు సమాధానం చెబుతూ 2023 డిశంబర్ నుంచి 2025 డిశంబర్ వరకూ ఉన్న కాలంలో తెలంగాణా వ్యాప్తంగా 1100 కేసులు నమోదు చేశామని, ఇదంతా బెల్ట్ షాపుల అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోడాని కేనన్నారు. అంటే ఈ దొంగ లిక్కర్ అమ్మకాల విషయంలో ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీంతోబాటు 25.11.2025 తేదీన రాష్ట్ర హైకోర్టులో..

ఓ కేసులో గౌరవ జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డి స్పష్టమైన తీర్పు చెప్పారు. బెల్ట్ దుకాణాల వల్ల సమాజానికి చేటు కలుగుతుం దని, అందువల్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆందోళన వ్యక్తం చేయడం తెలిసిందే. ఈవిధంగా ఒకటి కాదు తెలంగాణా హైకోర్టులోనూ ఈ చీకటి వ్యాపారాన్ని అడ్డుకోడానికి ఎన్నో పిటిషన్లు పడ్డాయి.

అన్నింట్లోనూ ఒకటే తీర్పులు. అదే..బెల్ట్‌షాపుల బెండు తీయమని. ఇవన్నీ క్రోడీకరించి వివరంగా రేపటిసంచికలో అందిస్తాం. ఏ లైసెన్స్డ్ దుకాణం నుంచి ఎంతెంత లిక్కర్ ఏ గ్రామాలకు చేరుతున్నదో ఆధారాలతో సహా వెల్లడిస్తాం. మరి ఇంత జరుగుతున్నా సంబంధిత ఆబ్కారీవారు ఇలా చూస్తూ ఎందుకుండిపోతున్నారో అదీ చర్చిద్దాం.

# రేపే సీఎం రైతు ఆశీర్వాద బహిరంగ సభ

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతుండగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే వర్షం కారణంగా సభ ప్రాంగణం మొత్తం బురదమయం కావడం స్టాల్స్ ను ఏర్పాటు చేసే పరిస్థితి లేకపోవడంతో అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కొంత ఆందోళనలో ఉన్నారు. సోమవారం కూడా వర్షం కురిస్తే మంగళవారం జరిగే సభ నిర్వహణ ఎలా ఉంటుందోనని అధికారుల్లో ఉత్కంఠత నెలకొంది.రైతు భరోసా నిధుల విడుదల చేయనున్న సీఎం రేవంత్.... రైతు భరోసా నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగన్నాథపురం సభ వేదిక మీదనుండే విడుదల చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభకు హాజరై రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులందరూ సభలో పాల్గొనే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. ఖరీఫ్, రబీ సీజన్లకు చెరో రూ.6 వేల చొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నారు. ఈ నిధుల విడుదల కార్యక్రమాన్ని వ్యవసాయ ప్రాధాన్యత కలిగిన చింతకాని మండలం నుంచే ప్రారంభించడం ద్వారా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనే సందేశాన్ని ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. సభ ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మధిర నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై ప్రతి పోలింగ్ బూత్‌కు ప్రత్యేక ఇన్‌చార్జిలను నియమించాలని సూచించారు. సభకు వచ్చే ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అంశాలపై మైక్రో ప్లానింగ్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం కోసం ఆరు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. మండల నిర్వహణ కమిటీ, వాహనాల పర్యవేక్షణ కమిటీ, ప్రచార కమిటీ, మీడియా కమిటీ, తాగునీటి కమిటీ, వాలంటీర్ కమిటీలు ఇప్పటికే తమ పనులను ప్రారంభించాయి. సభకు హాజరయ్యే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు సభా ప్రాంగణాన్ని పలుమార్లు పరిశీలించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక బస్సులు, వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సభను చారిత్రాత్మకంగా మార్చాలని కాంగ్రెస్ నాయకత్వం కార్యకర్తలకు పిలుపునిచ్చింది. రైతాంగలక్షలాది మంది రైతుల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఒక్క క్లిక్‌తో రైతు భరోసా నిధులను విడుదల చేయనుండటంతో చింతకాని రాష్ట్ర దృష్టిని ఆకర్షిస్తోంది. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని ఈ సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికార యంత్రాంగం, కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి

**సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు వర్షం అడ్డంకేనా?**

రైతు ఆశీర్వాద సభకు వర్షం అడ్డంకిగా మారుతుందా అనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది. ఇప్పటికే సభ ఏర్పాట్లు చివరి దశకు చేరుకోగా, వాతావరణ పరిస్థితులు అధికారులను, పార్టీ నాయకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, రహదారుల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ భారీ బహిరంగ సభకు జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధి నుంచి వేలాదిగా రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యే అవకాశముంది. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. రైతు భరోసా, పంట రుణమాఫీ అమలు పురోగతి, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు పథకాలపై సీఎం కీలక ప్రకటనలు చేసే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జిల్లా యంత్రాంగం సభా ప్రాంగణంలో నీరు నిల్వ కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు తాత్కాలిక కాలువలు తవ్వడం, పార్కింగ్ ప్రాంతాల్లో మట్టి, మొరం వేయడం, వేదిక వద్ద వాటర్‌ప్రూఫ్ ఏర్పాట్లు చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. వర్షం వచ్చినా సభకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.మరోవైపు కాంగ్రెస్ శ్రేణులు మాత్రం వర్షం వచ్చినా సభ విజయవంతమేనని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉందని, వర్షం కారణంగా సభా ఉత్సాహం ఏమాత్రం తగ్గదని నాయకులు చెబుతున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా గ్రామాల వారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.సభ నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సీఎం పర్యటనకు సంబంధించి ట్రాఫిక్, పార్కింగ్, ప్రజల రాకపోకలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. వర్షం కురిసినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# రాష్ట్రంలో మహిళ సంఘాలకు రైస్ మిల్లులు

**నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త**

రాష్ట్రం లోని మహిళలను కోటేశ్వరులను చేసే భాగంగా మహిళలకు రైస్ మిల్లులు కూడ అందించే ప్రక్రియను చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం అప్పలనరసింహాపురం, రాజారాంపేట, కోరట్లగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని మహిళలను కోటేశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళ సంఘాల వారికి రైస్ మిల్లులను అందించటం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తోనే రాష్ట్రం లోనే నేలకొండపల్లి మహిళ సంఘంకు రైస్ మిల్లు అందించి పథకం ను ప్రారంభించేందుకు కార్యచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు అందించినట్లు పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల వారికి రూ.63 వేల కోట్ల రుణాలను అందించామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దూసుకపోతుందని అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజతో పాటు తడిసిన గింజను కూడ కొనుగోలు చేయటంతో పాటు, వారం లోపే వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. రైతుల కు గతంలో ఎన్నాడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు ను త్వరలోనే రెండో విడత, మూడు, నాలుగు విడతలుగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి మంజూరు చేస్తామన్నారు. ఎల్నినో ప్రభావంతో రైతులు నీటి వినియోగంను దృష్టిలో పెట్టుకుని వర్షాధార పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం, రాజారాంపేట పంచాయతీలో సర్పంచ్ రాయపూడి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేసి కార్యక్రమం ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, కోరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, బచ్చలకూరి నాగరాజు, మామిడి వెంకన్న, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, ఆరెకట్ల గురవయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఆన్‌లైన్ మట్కా దందా...

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒకప్పుడు కొన్ని వీధులకే పరిమితమైన ఈ జూదం, ఇప్పుడు ఈ బస్తి కేంద్రంగా మొత్తం జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీలకు విస్తరిం చినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఇక్కడి నుంచే కొందరు నిర్వాహకులు, ఏజెంట్లు నెట్‌వర్క్‌ను నడుపుతూ రోజుకు లక్షల రూపాయల లావాదేవీలు జరుపుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**పోలీసుల నిఘా కళ్లు కప్పడానికి కేటుగాళ్లు ఎంచుకున్న మార్గం!!వాట్సాప్**

రహస్య గ్రూపుల్లో ముఖ పరిచయం, నమ్మకం ఉన్న వారిని మాత్రమే ఈ వాట్సాప్ గ్రూపుల్లో యాడ్ చేస్తున్నట్లు సమాచారం. నమ్మకమైన కస్టమర్లతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, అందులోనే నంబర్ల బుకింగ్స్, బెట్టింగ్స్ తీసుకుంటున్నారు. గ్రూప్ లింకులు ఎవరికీ పంపడం లేదని తెలిసింది.

నంబర్లను పేపర్‌పై రాసే పాత పద్ధతికి గుడ్ బై చెప్పారు. కేవలం వాట్సాప్ మెసేజ్ లేదా వాయిస్ నోట్ ద్వారా "సింగిల్, పట్టీ, జోడీ" నంబర్లను బుక్ చేసుకుంటున్నట్లు సమాచారం. డబ్బుల లావాదేవీల కోసం గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యూపీఐ (గిశి) అకౌంట్లను వాడు తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ అకౌం ట్లు కూడా నిర్వాహకుల పేరు మీద ఉండవని, అమాయకులైన కూలీలకో, లేదా వేరే రాష్ట్రాల వారి పేరిటో ఉన్న అకౌంట్లను కొనుగోలు చేసి వాడుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**'పదికి వెయ్యి' అంటూ మాయాజాలం.. ఆకర్షితులవుతున్న సామాన్యులు**

ఈ దందా ఇంత వేగంగా విస్తరించడానికి ప్రధాన కారణం నిర్వాహకులు విసురుతున్న వల అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కేవలం పది రూపాయలు పెడితే.. వెయ్యి రూపాయలు మీ సొంతం అంటూ ప్రచారం చేస్తున్నట్లు తెలిసింది. "పది రూపాయలే కదా పోతే పోయింది, వస్తే వెయ్యి వస్తుంది" అనే ఆశతో రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, చివరికి కాలేజీ యువత సైతం ఈ దందాలో చిక్కుకుంటున్నట్లు సమాచారం. మొదట చిన్న మొత్తాలతో మొదలై, ఆ తర్వాత రోజుకు వేల రూపాయలు బెట్టింగ్ కాస్తూ అప్పులపాలు అవుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

**మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కలెక్షన్లు**

ఉదయం ఓపెన్, సాయంత్రం క్లోజ్ అంటూ రోజుకు రెండు, మూడు సార్లు నంబర్లు విడుదలవుతున్నట్లు సమాచారం. ముంబై, కళ్యాణ్, శ్రీదేవి, మిలాన్, టైం బజార్, రాజధాని మట్కా రిజల్ట్స్ ఆధారంగా ఈ ఆట నడుస్తున్నట్లు తెలుస్తోంది. రోజువారీ కలెక్షన్ల రూపంలో గంగా హుస్సేన్ బస్తి కేంద్రంగా లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గెలిచిన వాడికి పదికి వెయ్యి ఇస్తున్నట్లు నమ్మిస్తూనే, వంద మందిలో 99 మందిని ముంచేస్తూ నిర్వాహకులు లాభపడు తున్నట్లు బాధితులు వాపోతున్నారు.

**పోలీసులకు సవాల్‌గా మారిన హైటెక్ జూదం**

ఫిజికల్‌గా ఎలాంటి ఆధారాలు దొరకక పోవడం, అంతా వాట్సాప్ లోపల, డిజిటల్ స్క్రీన్ల వెనుక జరిగిపోతుండటంతో పోలీసులకు సైతం ఇది పెద్ద సవాల్‌గా మారింది. గంగా హుస్సేన్ బస్తితో పాటు జిల్లా కేంద్రంలో వేళ్లూనుకుపోతున్న ఈ ఆన్‌లైన్ మట్కా దందాను ఆదిలోనే తుంచేయకపోతే.. ఎన్నో పేద కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఈ వాట్సాప్ మట్కా ముఠాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..

# భీకర వర్షం... సభపై అనుమానాలు

**సభ ప్రాంగణంలోకి అడుగులోతూ నిలిచిన నీళ్లు**

**చింతకాని, ప్రభాతవార్త జూన్ 28**

ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటలకు కురిసిన బీకర వర్షానికి సీఎం సభ జరుగుతుందో లేదో అనుమానాలు అధికారులు మల్లగొల్లలు పడుతున్నారు ఈనెల 30వ తేదీన మండలంలోని మత్కేపల్లి క్రాస్ రోడ్ లో రైతు ఆశీర్వాద సభకు అధికారులు ముమ్మరంగాఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధులను విడుదల చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి వర్షం తీవ్ర అంతరాయం కలిగించే పరిస్థితులు నెలకొన్నాయి శుక్రవారం శనివారము, ఆదివారం కురుస్తున్న భారీ వర్షాలకు సభా ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి సుమారు అడుగున్నార లోతు నీళ్ళు సభా ప్రాంగణంలో ఉండటం ఆ నీళ్లను ఎప్పటికప్పుడు బయటికి అధికారులు పంపిస్తున్నప్పటికీ వర్షం ఏమాత్రం తగ్గకుండా రావడంతో సభా ప్రాంగణం మొత్తం బురద మయంగా మారిపోయింది ...ఒకపక్క మంత్రులు అధికారులను అప్రమత్తం చేస్తూ ఏది ఏమైనా పిడుగులు పడిన...

బీకర వర్షం వచ్చినా సీఎం సభ ఖచ్చితంగా జరుగుతుందని చెప్తున్నప్పటికీ వరుణ దేవుడు ప్రతాపం చూపిస్తుండడంతో ఏం చేయలేని స్థితిలో అధికారులు సమలోచనలు చేస్తున్నారు అవసరమైతే జర్మనీ నుంచి హ్యాం గర్ల తీసుకొని వచ్చేయినా సరే సభను నడిపిద్దామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పినప్పటికీ ఈ బురద మయంలో సభ ఏర్పాట్లు కష్టతరంగనే మారింది రైతు మెగా మేళ కి ఏర్పాటు చేసినటువంటి ప్రాంగణంలో స్టాల్స్ మొత్తం గాలి దుమారానికి చెల్ల చేదురయ్యాయి లోపలికి నీళ్లు కూడా చేరి డేరాలన్నీ పడిపోతున్నాయి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సభ ఏర్పాట్లను అధికారులు చేస్తున్నప్పటికీ సభ జరిగే వరకూ రకాల అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి

## రూరల్‌లో భారీ వర్షం..

### రైతుల్లో ఆనందం

### ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతన్నలు..

### వ్యవసాయ పనులు జోరందుకోనున్న వేళ

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షం రైతుల్లో కొత్త ఆశలు నింపింది. గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రతతో ఆందోళన చెందుతున్న రైతులకు ఈ వర్షం ఊరటనిచ్చింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఖరీఫ్ సీజన్ సాగు పనులకు సిద్ధమవుతున్నారు. భూములు పూర్తిగా తడవడంతో దుక్కి దున్నడం, పొలాల చదును, విత్తనాలు చల్లడం వంటి పనులు వేగంగా ప్రారంభించేందుకు రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గంటలపాటు కురిసిన వర్షంతో చెరువులు, కుంటలు, కాలువలు, వాగుల్లోకి నీరు చేరింది. భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉండటంతో బోర్లపై ఆధారపడే రైతులకు కూడా ఇది ఎంతో ఊరటనిచ్చింది. వర్షపు నీటితో పశువులకు మేత లభించే అవకాశాలు మెరుగుపడటంతో పశుపోషకులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, తదితర ఖరీఫ్ పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నారు. సరైన సమయంలో వర్షం కురవడంతో సాగు పనులు ఆలస్యం కాకుండా ప్రారంభమవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలు మరో కొద్ది రోజులు కొనసాగితే పంటల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచిస్తున్నారు. నాణ్యమైన విత్తనాలను ఉపయోగించడం, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే వర్షాల మధ్య వచ్చే విరామాలను దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మొత్తానికి, రూరల్ మండలంలో కురిసిన ఈ భారీ వర్షం రైతులకు కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎండలతో నిరాశలో ఉన్న రైతన్నల్లో ఆశలు చిగురించగా, ఖరీఫ్ సీజన్‌కు శుభారంభం లభించినట్లైందని రైతులు చెబుతున్నారు. ఇదే విధంగా వర్షాలు అనుకూలంగా కురిస్తే ఈ ఏడాది ఖరీఫ్ పంటలు మంచి దిగుబడులు ఇచ్చే అవకాశముందని, వ్యవసాయ రంగం తిరిగి కళకళలాడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## పోలియో నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత..

### ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమ

కూసుమంచి, జూన్ 28 (ప్రభాతవార్త) :

పోలియో నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని కూసుమంచి ఉపసర్పంచ్ చెన్ను వెంకటరమణ అన్నారు. ఆదివారం కూసుమంచి గ్రామపంచాయతీ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5సంవత్సరాలలోపు చిన్నారులందరికీ తప్పకుండా వేయించాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతతీసుకుంటేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని కోరారు. ఈ సందర్భంగా మండలవైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ తో పాటు గ్రామస్తులు, ఆశాలు రమాదేవి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం

### మండల వైద్యాధికారి సాయికుమార్

కూసుమంచి, జూన్ 28(ప్రభాతవార్త) :

కూసుమంచి మండల వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా మొదటి రోజు ముగిసినట్లు వైద్యాధికారి సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించిందని తెలిపారు. మొదటి రోజు నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేకంగా పోలియో బూతులు ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందన్నారు. రెండో రోజు మూడో రోజు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు మిగతా వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి ఇంకా పోలియో చుక్కలు వేసుకుని పిల్లలను గుర్తించి వారికి చుక్కలు వేస్తారని తెలిపారు. ఇటుక బట్టీలు మండల వ్యాప్తంగా ఉన్న నర్సరీలు ఇతర పని ప్రదేశాల్లో ఉన్న పిల్లలందరినీ గుర్తించి వారికి ప్రత్యేకంగా చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి.

ఏన్కూరు, జూన్ 28, ప్రభాత వార్త :

ఈనెల 30వ తేదీన ఖమ్మం జిల్లా..మధిర నియోజకవర్గం చింతకాని మండలంలోని జగన్నాధపురం గ్రామంలో నిర్వ హించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని వైరా నియోజ కవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని కమ్మ వారి కళ్యాణ మండపంలో జన సమీకరణ సన్నాక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నా యక్ మాట్లాడుతూ..అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వించబోయే సభకు రైతులు..పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజ రై జయప్రదం చేయాలని ఆయన కోరారు. రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నందున ఏన్కూరు మండలం నుండి పెద్ద సంఖ్యలో.. రైతులు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. .నాయకులు..ప్రజాప్రతినిధులు భా రీ సంఖ్యలో సభకు తప్పనిసరిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జన సమీకరణ కోసం ముఖ్య నాయ కులకు ఆయన బాధ్యతలు అప్పగించారు. ఈ సభ ప్రాంగణం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సీఎం రైతు భరోసా నిధులను అన్నదాతల ఖాతాలలో జమ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం రైతుల సం క్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం రైతు ఆశీర్వాద సభ పోస్టర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, జిల్లా కమిటీ కార్యదర్శులు కొప్పుల ప్రభావతి, తంబళ్ల సామేలు, మండల ఇన్చార్జి రాంపూడి రోశయ్య, మండల మాజీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, ఓబీసీ మండల అధ్య క్షుడు మొగిలి నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలూ నాయక్, మాజీ ఎంపీటీసీ మే డా ధర్మారావు, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు బానోతు లక్ష్మ, ఆజ్మీరా సు రేష్ నాయక్, ధారావత్ సోని, సాగబోయిన రాణి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, దళపతి భువనేశ్వర్ రాజు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, యల్లముద్ది జనార్దన్ రావు, మలకం గంగయ్య, రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పాల్గొన్నారు.



## ఖమ్మం కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి యం గన్యానాయక్ డిమాండ్**

నేలకొండపల్లి, జూన్ 28(ప్రభాతవార్త):

ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ కార్యాలయంను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి యం.గన్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కమిటీ సంఘం సమావేశం ఆ సంఘం నాయకులు భూక్యా నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలోయం.గన్యానాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.!!రైతు భరోసా డబ్బులను అర్హులైన గిరిజన రైతులందరికీ విడుదల చేయాలని, రెండు లక్షల రుణమాఫీ చేయాలని.!!పాలేరు నియోజకవర్గంలో భూభారతిలో సమస్యలు ఉన్న గిరిజన రైతుల భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద కూలీలందరికీ కూలి బందు రూ.12 వేలు వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్లు లోను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు భూక్య కృష్ణ, సంఘం సలహాదారులు, డివిజన్ కమిటీ సభ్యులు హలవత్ నరసింహారావు, హలవత్ రామీ, మంగతా, బాలు తదితరులు పాల్గొన్నారు.






## గాడ్రాలలో విషాదం

### పిడుగుపాటుకు గురై యువకుడు మృతి

అశ్వారావుపేట అర్బన్, జూన్ 28 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట మండల పరిధిలో ఆదివారం ఘోర విషాదం చోటుచేసుకుంది. మండలంలోని



గాడ్రాల గ్రామంలో పిడుగుపాటుకు గురై ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాడ్రాల గ్రామానికి చెందిన జెడ్డి దావీద్ (22) అనే వ్యక్తి పొలం పనుల నిమిత్తం బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఆ సమయంలో ఓ చెట్టుకిందకు దావీదు వెళ్ళగా ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో తీవ్రంగా గాయపడిన దావీద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న వెంటనే కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని దావీదు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. కష్టపడి పనిచేసుకునే వ్యక్తి పిడుగుపాటుకు గురై అకాల మరణం చెందడంతో గాడ్రాల గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు సమాచారం అందుకుని తదుపరి చర్యలు చేపట్టారు.

## బౌండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.25,000 జరిమానా

పాల్వంచ, జూన్ 27 ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నేరాలకు పాల్పడే నేరస్థులపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల కఠిన చర్యలు, బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అవుల వెంకటరెడ్డి (తండ్రి: దివంగత రామసుబ్బారెడ్డి), లారీ మరియు జేసీబీ యజమాని, గతంలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతని చట్టవిరుద్ధ కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని, 2005 2026న అతడిని నివారక చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని, గౌరవనీయ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, బూర్గంపాడు వారి ఎదుట హాజరుపరిచి, ఆరు నెలలపాటు సత్ప్రవర్తన పాటించాలని బౌండ్ ఓవర్ చేశారు. అయితే, బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ 05062026న పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.229/2026లో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 318(4), 329(3), 303(2), ప్రజా ఆస్తుల ధ్వంస నిరోధక చట్టం (పిడిపిపి ఆక్ట్) సెక్షన్3 కింద నమోదైన కేసులో ఏ2 నిందితుడిగా పాల్గొన్నాడు. దీంతో, బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు అతనిపై రూ.25,000/ జరిమానా విధించి, వసూలు చేయడం జరిగింది. బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై, అలాగే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయి పోలీసులు హెచ్చరించారు.

## పల్స్ పోలియో విజయవంతం

నేలకొండపల్లి, జూన్ 28 (ప్రభాతవార్త):

పల్స్ పోలియో కార్యక్రమంఆదివారం నేలకొండపల్లి మండలం నందు విజయవంతమైంది. మండలం లోని చెరువుమాధారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3046 మంది చిన్నారులు ఉండగా వారిలో 2954 మంది చిన్నారులు పల్స్ పోలియో చుక్కలను వేశారు. మిగిలిన చిన్నారులకు



సోమ, మంగళవారంలో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలను వేయిస్తామని వైద్యాధికారులు తెలిపారు. మండలం లోని వివిధ గ్రామ పంచాయతీలలో ఆయా పంచాయతీ సర్పంచ్ లు పల్స్ పోలియో కార్యక్రమం ను ప్రారంభించారు. జిల్లా ప్రత్యేకాధికారి కార్యక్రమం ను పలు గ్రామాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కలయిక

### - ఏడు పదులు వయస్సులో గత స్మృతులను గుర్తు చేసుకున్న వైనం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** స్నేహానికి హోదా, వయస్సు అడ్డుకాదనే చాటిచెప్పేలా సాగింది బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కలయిక. ఆదివారం బూర్గంపహాడ్ లోని జక్కం పెద్ద బుచ్చయ్య మెమోరియల్ కళాశాలలో 1967. 68 సంవత్సర హైస్కూల్ బ్యాచ్ స్వర్ణోత్సవ కలయిక కనులపండుగగా సాగింది. ప్రముఖ వైద్యులు చెన్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 70సంవత్సరాలు పైబడిన రిటైర్డ్ ఉద్యోగులు, ప్రముఖ లాయర్లు, వైద్యులు, రాజకీయ నాయకులు రైతులు, వ్యాపారస్తులతో పాటు జనజీవన స్రవంతిలో కలసిన మాజీ నక్సలైట్లు తమ తమ హోదాలతో పాటు వయస్సుతో వచ్చే సమస్యలను పక్కనుపెట్టి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ రాష్ట్రాలలో వివిద ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులతో గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చిన్ననాటి స్నేహితులతో సరదాగా గడుపుతూ తమ కుటుంభ విషయాలతో పాటు తమ ప్రస్తుత జీవిస్తున్న తీరుసు పంచుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఔసర్ జక్కం గోపయ్య తో పాటు మృతి చెందిన తమ మిత్రులకు సంతాపం తెలియచేస్తూ, రెండు నిమషాలు మోనం పాటించారు. నిర్వాహుకులు డాక్టర్ చెన్నం సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చందా లింగయ్య దొర, బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో పల్స్ పోలియో విజయవంతం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన పల్స్ పోలియో ప్రోగ్రాం దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం పర్ణశాల నరసాపురం పిహెచ్సి ల పరిధిలో నిర్వహించారు లక్ష్మీ మ్నగరం గ్రామంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు దుమ్ముగూడెం పిహెచ్సి పరిధిలో ఉన్న గ్రామాల్లో 1442 మంది పిల్లలకు గాను 1528 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి తెలిపారు అలాగే పర్ణశాల పిహెచ్సి పరిధిలో 1363 మంది పిల్లలకు గాను 1354 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సచిన్ తెలిపారు సోమవారం కూడా పోలియో చుక్కల కార్యక్రమం జరుగుతుందని ఎవరైనా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించకపోతే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు తెలిపారు.

### - మారుమూల సిరిగుండంలో...

చత్తీస్గడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన వలస గొత్తి కోయ గ్రామం సిరిగుండంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు దుమ్ముగూడెం పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి ఆ గ్రామంలో ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు మండల కేంద్రానికి అతి దూరంగా మారుమూల గ్రామమైన సిరిగుండం గ్రామంలో నికి వెళ్లాలంటే సరైన రహదారి సౌకర్యం కూడా లేదు అటువంటి గ్రామాన్ని వైద్య సిబ్బంది సందర్శించి గ్రామంలో ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పలు సూచనలు జాగ్రత్తలు గ్రామస్తులకు తెలిపారు ఈ కార్యక్రమాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పోలియా రహిత సమాజమే లక్ష్యం

### - విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మండల వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని డాక్టర్ నగేష్ అన్నారు. మండల వ్యాప్తంగా మొదటిరోజు నాలుగు రోడ్లుగా విభజించి సుమారు 58 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసి జీరో నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందించడం జరిగిందన్నారు. 58 బూత్ లతోపాటు రెండు ట్రాన్సిస్టర్ (బస్టాండ్ సెంటర్లు) కేంద్రాలు, ఒక మొబైల్ కేంద్రం (వాహనం ద్వారా) పోలీయా చుక్కలు అందించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలు 2962 మంది ఉండగా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలను వేయడం జరిగిందన్నారు. వీరితోపాటు ఇతర రాష్ట్రాల నుండి పలు కార్యక్రమాల వలన వచ్చిన వారికి పోలియో చుక్కలు అందించడం జరిగిందన్నారు. 3182 పిల్లలకు పోలియో చుక్కలు అందించినట్లు తెలిపారు. కేవలం మన మండలంలో కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి కూడా పలు కేంద్రాల నుండి పోలియో చుక్కలు అందించామని తెలిపారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కేఆర్ కే వి ప్రసాద్ పాల్గొని పిల్లలకు పోలియా అందించి పరిశీలించారు. అదేవిధంగా మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి మోరంపల్లి బంజర్, కృష్ణ సాగర్, లక్ష్మీ మ్పురం గ్రామాల్లో పలు పోలియో కేంద్రాల్లో పర్యటించి పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు మండలంలో 18 పంచాయితీల్లోని ఆయా పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు పాలకవర్గ సభ్యులు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### - ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్



**భద్రాచలం, ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారికి భవిష్యత్తులో అంగవైకల్యం కలగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని సెయింట్ పాల్ హైస్కూల్లో జాతీయ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోలియో ఒక వైరస్ వ్యాధి అని దానిని చిన్నతనంలోనే నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పోలియో డ్రాప్స్ పిల్లలకు వేయించాలని కోరారు. అంగవైకల్యం రాకుండా ఉండేందుకు ఈ పోలియో డ్రాప్స్ కాపాడతాయని అన్నారు ప్రతి ఇంట్లో ఐదు సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలందరికీ ప్రతి ఒక్కరూ డ్రాప్స్ వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరం భాగస్వాములై చిన్నారుల భవిష్యత్తును కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్ మరియు పాయం శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వైభవోపేతంగా గోదావరి నదిహారతి





**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం దివ్య క్షేత్రంలోని పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద వరుణ దేవుని ముత్యాల చినుకుల మధ్య నిజ జేష్ఠ శుద్ధ చతుర్దశి ఆదివారం నాడు గోదావరి మాతకు హారతులు సమర్పించడం జరిగిందని పురోహితులు రామవజల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి సమయంలో వర్షపు ముత్యపు జల్లులు కురుస్తుండగా గోదావరి మాతకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి భక్తి భావంతో స్నాన ఘట్టాల వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి దేవాలయం ప్రాంగణము నుండి పురోహితులు హారతులు సమర్పించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే సృష్టింప చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి పిచ్చేటి రాములు హైదరాబాద్ మరియు వారి కుటుంబ సభ్యులు బిఎస్ఎన్ రెడ్డి, రామకృష్ణ దంపతులు గోదావరి మాతకు ప్రసాదం సమర్పించగా ఆ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరిగినదని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు అశోక్ కుమార్ శర్మ, సౌమిత్రి ,శేషాచార్యులు, బుక్కపట్నం రామాచార్యులు, తేజ శర్మ, శివ మరియు స్వచ్ఛంద సంస్థలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

### - ఐటిడిఏ పిఓ బి. రాహుల్



**భద్రాచలం ప్రభాతవార్త :** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## చాతకొండ పంచాయతీలో ముమ్మరంగా సర్...

లక్ష్మీదేవిపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:

లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం చాతకొండ గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైవర్స్ కాలనీ లో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సర్పంచ్ ఈశ్వరమ్మ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పర్యవేక్షణ చేయాలని, ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని కోరారు. గ్రామస్థాయిలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజ్జ ఈశ్వరమ్మ, బిఆర్ఎస్ లక్ష్మీ మ్రదేవిపల్లి మండల బిసి సెల్ ప్రెసిడెంట్ శేషాద్రి వినోద్, సాటివారిగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఉబ్బని రాజు, బిఎల్ఓ బేబి రత్తమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

సుజాతనగర్ జూన్ 28 ప్రభాతవార్త:

కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ పరిధిలోని స్థానిక ఏపీజీవీబీ బ్యాంక్ ప్రాంగణంలో డాక్టర్ వెంకటేశ్వర్లు ,మరియు ఏఎన్ఎం చిన్నమ్మాయి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంను 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి సాయి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మూలన కొరకు పుట్టిన ప్రతి ఒక్క 5 సవత్సరాలలోపు పిల్లలకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేపించాలని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలు అందరూ సద్వినియోగపరుచుకొని అంగవైకల్యం లేని భవిష్యత్తు తరాల కోసం పోలియో రహిత భారతావని స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల ఎంపీప కుంచం కృష్ణ, స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ బత్తుల మధుచంద్

పాల్వంచ టౌన్,జూన్ 28 (ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణంలోని 38వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, ఆదర్శనగర్ అంగన్వాడీ కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని బీఆర్ఎస్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి చిన్నారికి రెండు చుక్కలు... జీవితాంతం రక్షణ" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. దేశం పోలియో రహిత హోదాను కొనసాగించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇప్పటికే పోలియో రహిత రాష్ట్రంగా నిలిచిందని, ఈ ఘనతను భవిష్యత్తులో కూడా కొనసాగించేందుకు ప్రజలు ఆరోగ్య శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం సీఎచ్సీ పరిధిలోని 10 పల్స్ పోలియో బూత్లలో విధులు నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను అభినందించిన కార్పొరేటర్ బత్తుల మధుచంద్, వారికి తన సొంత ఖర్చులతో టిఫిన్, భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కృపామణి, శశికళ, డివిజన్ ఆఫీసర్ వీరభోయిన సంపత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు పెరుమాలపల్లి సౌభాగ్యం, సుగుణవాణి, బీఆర్ఎస్ నాయకులు తుంగపాటి లక్ష్మీ మ్రనారాయణ, ధనుష్ యాదవ్, పోలంపల్లి సాయితేజ (బబ్లు), డివిజన్ ప్రజలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాకు ఐఐటీ కోసం డాక్టర్ బి.ఎస్. రావు పాదయాత్ర

పాల్వంచ టౌన్, జూన్ 28, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు భారతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఐఐటీ) ఏర్పాటు కావాలని ఆకాంక్షిస్తూ ప్రముఖ చెవి, ముక్కు, గొంతు శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ బి.ఎస్.రావు (ఎం.ఎస్.ఈఎన్టీ) భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రత్యేక దర్శనం కోసం పాదయాత్ర చేపట్టారు. జిల్లా అభివృద్ధి, యువతకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన ఈ యాత్రను ప్రారంభించడం అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు. జిల్లాకు ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ రావాలనే సంకల్పంతో ఆయన చేస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎస్. రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన ప్రయాణం సుఖశాంతులతో కొనసాగాలని, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులతో ఆయన సంకల్పం నెరవేరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఐఐటీ మంజూరు కావాలని జిల్లా ప్రజలు ప్రార్థిస్తున్నారు.



## పిల్లల ఆరోగ్యంపైనా రాజకీయాలా? పల్స్ పోలియోలో కలకలం!

### - పాల్వంచలో వైద్య సిబ్బంది పాత్రను తొక్కేస్తున్న కార్పొరేటర్లు!

### - కార్పొరేటర్లు ఏఎన్ఎంలా?



పాల్వంచ టౌన్ (జూన్ 28), ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగింది. ఐదేళ్లలోపు చిన్నారులను పోలియో వ్యాధి నుంచి రక్షించేందుకు చేపట్టే ఈ కార్యక్రమం భావితరాల ఆరోగ్యానికి ఎంతో కీలకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే పాల్వంచలోని కొన్ని పోలియో కేంద్రాల్లో కార్యక్రమం నిర్వహణపై వివాదం నెలకొంది. పోలియో చుక్కలు వేయాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బందిదే అయినప్పటికీ, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ కనిపించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇది ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమమా? లేక రాజకీయ ప్రచార వేదికగా మారిందా? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతున్నాయి. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది పర్యవేక్షణలో జరగాల్సిన కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రత్యక్షంగా పాల్గొనడం సరైందేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది తల్లిదండ్రులు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాల్లో రాజకీయ ప్రచారం కంటే వైద్య నిబంధనలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఏఎన్ఎంలు నిర్వహించాల్సిన బాధ్యతలను రాజకీయ నాయకులు చేపట్టడం తగదని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత ప్రజాప్రతినిధులు లేదా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది. వాస్తవ పరిస్థితులపై అధికారులు విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా చర్యలు జరిగి ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం జోరుగా సాగుతోంది. కానీ ఈ కీలక ఆరోగ్య డ్రైవ్లో రాజకీయ ప్రచారం జోక్యం చేసుకోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం, ఆందోళన నెలకొన్నాయి.

### - వాస్తవం ఏంటంటే..

స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు కొందరు తమను తాము డాక్టర్లుగా భావిస్తూ ప్రత్యక్షంగా పిల్లలకు పోలియో చుక్కలు (వ్యాక్సిన్) వేస్తూ సెల్ఫీలు, పబ్లిసిటీ వేడుకలు చేసుకుంటున్నారు. శిక్షణ పొందిన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు చేయాల్సిన పనిని రాజకీయ నాయకులు చేయడం సరైందేనా? అని ప్రశ్నలు రేగుతున్నాయి.

### - ప్రజలు మండిపడుతున్నారు:

"పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు అంతా వీరి చేతిలోనా? ఒక్కోసారి మోతాదు తప్పిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? వీరికి వైద్య శిక్షణ ఉందా? పిల్లల బతుకులతో ఆటలా?" అంటూ స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

- వైద్య నిపుణులు హెచ్చరిక:

పల్స్ పోలియో వ్యాక్సిన్ను నిర్ణీత ఉష్ణోగ్రత, శుభ్రత, నియమిత మార్గదర్శకాల ప్రకారమే ఇవ్వాలి. అనుభవం లేని వ్యక్తులు ఇవ్వడం వల్ల ఆరోగ్య ప్రమాదాలు తప్పవని, వెంటనే ఆరోగ్య శాఖ జోక్యం చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### - ప్రజల డిమాండ్:

రాజకీయ నాయకులను కార్యక్రమం నుండి తొలగించాలి.

క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలి.

ఇకమీదట వ్యాక్సినేషన్ పూర్తిగా వైద్య సిబ్బంది చేతుల్లోనే ఉండాలి.

స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

### - ఆరోగ్య శాఖపై ఒత్తిడి:

ఈ విషయంపై ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి, కార్యక్రమాన్ని పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా మార్చాలని, ప్రజల్లో నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది. ఇది కేవలం పబ్లిసిటీ కాదు, పిల్లల ప్రాణాల ప్రశ్న. అధికారులు ఏం చేస్తున్నారు? అనే దానిపై కన్నేసి ఉంచాలని ప్రజలు నిర్ణయించుకున్నారు.

## మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి

### - పి.ఓ.డబ్ల్యూ జిల్లా నాయకురాలు ఇంటిక లక్ష్మి

ములకలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :

మహిళల హక్కుల సాధన కోసం, వారిపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల మహిళా సంఘం (పీడబ్ల్యూ) నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా నాయకురాలు ఇంటిక లక్ష్మి పిలుపునిచ్చారు. ములకలపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో ఈసం పార్వతి అధ్యక్షతన ప్రగతిశీల మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటిక లక్ష్మి మాట్లాడుతూ.. దేశంలో మహిళలు నేటికీ పితృస్వామ్య సమాజ వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళల పట్ల కనీస సానుభూతి లేదని, దేశంలో మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. హక్కుల రక్షణ కోసం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సాగే పోరాటాల్లో మహిళలంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం 15 మంది సభ్యులతో కూడిన ప్రగతిశీల మహిళా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షురాలుగా ఈసం పార్వతి, ఉపాధ్యక్షురాలుగా ఊకే వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా అడప పద్మ, సహాయ కార్యదర్శిగా మడకం లలిత, కోశాధికారిగా మడివి నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి కుంజా కృష్ణ, ఈసం వెంకన్న, చంటిబాబు, మడకం భద్రయ్య, మడివి సీతారాములు సంఘం నాయకురాళ్లు, సభ్యులు మిడియం కమల, మడివి రుక్మిణి, బొగ్గం చిలకమ్మ, మడకం రామలక్ష్మి, ఈసం ముత్తమ్మ, మడివి లక్ష్మి, ఈసం రాములమ్మ, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన భావితరాలే ప్రభుత్వ లక్ష్యం

**- పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత**

**- పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**



**మధిర జూన్ 28 ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన భావితరాల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇల్లందులపాడు గ్రామంలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూరేపటి సమాజ నిర్మాతలు నేటి బాలలే,అటువంటి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. ప్రపంచ దేశాలన్నీ పోలియో రహిత సమాజం కోసం కృషి చేస్తున్నాయి. మన దేశంలో కూడా ఈ లక్ష్యాన్ని వంద శాతం సాధించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు గల ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు.ఏ ఒక్క బిడ్డ కూడా చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదు,పట్టణంలోని ప్రతి గడపకూ మన సిబ్బంది చేరుతున్నారు.తల్లిదండ్రులు తమ బిడ్డకు గతంలో చుక్కలు వేయించినప్పటికీ, ఈసారి కూడా తప్పనిసరిగా కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలి అన్నారు.శారీరక,మానసిక దృఢత్వం ఉన్న బాలలే రేపటి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. పోలియో వంటి వ్యాధులు దరిచేరకుండా చూడటం ద్వారా మనం వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును బహుమతిగా ఇవ్వవచ్చు అని తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం కేవలం ఆరోగ్య శాఖ బాధ్యత మాత్రమే కాదు,ఇది ఒక సామాజిక బాధ్యత.ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వార్డు కౌన్సిలర్లు మరియు ప్రజలందరూ సమన్వయంతో పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు, కౌన్సిలర్ బెజ్జం రాజు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

**- మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలు**



**మధిర జూన్ 28 ప్రభాతవార్త:** పాలనాదక్షితతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి నేటి దేశ అభివృద్ధికి మార్గదర్శక నిలిచిన మహానేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని నాయకులు నివాళులర్పించారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి గల మహానేత పీవీ నరసింహారావు అని కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించిన ఆయన సేవలు చిరస్మరణీయమని, భారత రాజకీయ చరిత్రలో పీవీ నరసింహారావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీవీ నరసింహారావు ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, మున్సిపల్ కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి,యన్నం కోటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ నాయకులు తన్నీరు రామకృష్ణ, నకిరికంటి గోవింద్,బండారు నరసింహారావు,జింకల కోటేశ్వరరావు, మోదుగు బాబు దూదేకుల జానీ కటికల సీతారామిరెడ్డి సతీష్ తోట సాయి తదితరులు పాల్గొని పీవీ నరసింహారావుకు ఘనంగా నివాళులర్పించారు.

## మానసిక ఒత్తిళ్లను జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి..

**- గంజాయి, సైబర్ నేరాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై మధుప్రసాద్**




**ములకలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :** యువత, విద్యార్థులు మానసిక ఒత్తిళ్లను అధిగమించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే జీవన నైపుణ్యాల (లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్)పై అవగాహన ఎంతో అవసరమని ముల్కలపల్లి ఎస్సై మధుప్రసాద్ అన్నారు. గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కౌమార బాలికలకు నిర్వహించిన జీవన నైపుణ్యాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పరీక్షల ఒత్తిడి, అపజయాలు వంటి పరిస్థితుల్లో మానసికంగా దృఢంగా ఉండి సరైన నిర్ణయాలు తీసుకోవాలని, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి సామాజిక దురాచారాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై మధుప్రసాద్ సూచించారు. బాలికల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాలు జీవితాన్ని దెబ్బతీస్తాయని, ఎలాంటి సమస్య ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సిస్టర్స్ ఉదయ, రీమా, అరుణ, సుజాత, పోలీసు సిబ్బంది, కౌమార బాలికలు పాల్గొన్నారు.

## గో... ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్, భోజనం పునఃప్రారంభం



**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్ట్ ద్వారా గత రెండు సంవత్సరముల నుండి ప్రతిరోజు సాయంత్రం 6:00 నుండి 8 గంటల వరకు సుమారు 50 మంద్ది పైగా పేద పిల్లలకు ఉచిత ట్యూషన్ మరియు భోజనము సౌకర్యం కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు ఈ సంవత్సరం ఆదిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో . వేసవి సెలవులలో భాగంగా గత మే నెల ట్యూషన్ కి సెలవులు ఇవ్వడం జరిగింది. మరలా పున ప్రారంభం చేయడము జరిగింది. ఇందులో ట్యూషన్ ఇంచార్జ్ కృష్ణవేణి మాట్లాడుతూ మన గ్రామ పిల్లలకు చక్కని అవకాశాన్ని కల్పించిన గో ఇండియా ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు చేపడుతున్న కార్యక్రమాలను చూసిన స్థానిక పిల్లలు తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ ఇంచార్జ్ కృష్ణవేణి, రామకృష్ణ, లక్ష్మీ, మనీ, నాగరాజు, పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## నేడు (సోమవారం)న నిర్వహించనున్న మెగా రైతు మేళా రద్దు...

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్..**

**చింతకాని ప్రభాతవార్త, జూన్ 28:** చింతకాని మండలం మత్కెపల్లి క్రాస్ రోడ్, జగన్నాధపురం గ్రామంలో నేడు అనగా తేది: 2962026 (సోమవారం) రోజున నిర్వహించనున్న రైతు మేళా కార్యక్రమం భారీ వర్షం కారణాన రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు మంగళవారం (తేది: 3062026) న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ నిర్వహణ విషయమై సోమవారం ఉదయం క్షేత్ర సందర్శన చేసి, సాధ్యాసాధ్యాల మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొనారు.

## ములకలపల్లిలో ముమ్మరంగా పల్స్ పోలియో కార్యక్రమం..

**- మొదటి రోజే 98 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు**

**- డాక్టర్ సాయి కళ్యాణ్**

**ములకలపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :**




ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజే మండలంలోని ఐదేళ్లలోపు చిన్నారుల్లో 98 శాతం మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సాయి కళ్యాణ్ తెలిపారు.మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను స్థానిక సర్పంచ్ చంద్రలేఖ ప్రారంభించి చిన్నారికి పోలియో చుక్కలు వేశారు. అనంతరం డాక్టర్ సాయి కళ్యాణ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 35 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 2,385 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉండగా, మొదటి రోజే 2,348 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 98 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వెల్లడించారు.మండలంలోని 13 గుత్తికోయ హైరిస్క్ గ్రామాలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తొలి రోజే ఎనిమిది గ్రామాల్లో కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టి వంద శాతం లక్ష్యాన్ని సాధిస్తామని చెప్పారు.మొదటి రోజు వివిధ కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు సోమ, మంగళవారాల్లో ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే మిగిలిన ఐదు గుత్తికోయ హైరిస్క్ ప్రాంతాల్లో కూడా కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని చెప్పారు.ఐదేళ్లలోపు పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని వైద్యాధికారి డాక్టర్ సాయి కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గం

- టీయూడబ్ల్యూజే - ఐజేయూ ఇల్లందు డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- అధ్యక్షుడిగా మాదాసు నర్సి, ప్రధాన కార్యదర్శిగా సూరం శ్రావణ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ధారావత్ వీరన్న నియామకం





**ఇల్లందు, జూన్ 28 (ప్రభాతవార్త):** టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఇల్లందు డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సుభాష్‌నగర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మాదాసు నర్సి, ప్రధాన కార్యదర్శిగా సూరం శ్రావణ్ రెడ్డి , కోశాధికారిగా బొంగాని నరేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ధారావతు వీరన్న , అన్నారపు వెంకటేశ్వర్లు , రామకృష్ణ , సహాయ కార్యదర్శులుగా రాయల ప్రశాంత్ , పరమ ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి. శ్రావణ్ లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మహేందర్ రెడ్డి, కోడూరి పాపయ్య చారి, విజ్ఞాన్, సలీం, శ్రీనివాస చారి , గుడిపూడి నరేష్, తావుడోజు సందీప్, తోటకూరి జయంత్ , సదానంద చారి, సద్గుణ చారి,లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం మాట్లాడుతూ, జర్నలిస్టులు ఐక్యంగా ఉన్నప్పుడే వృత్తిపరమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ప్రధాన ధ్యేయమని పేర్కొంటూ, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో రాయితీలు, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రమేష్, జిల్లా నాయకుడు నాగ చందు, డివిజన్ పరిధిలోని పలువురు జర్నలిస్టులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి గౌరవం కోసం సమిష్టిగా కృషి చేయాలని సమావేశం ఆకాంక్షి ంచింది.

# పాత్రికేయుడు, కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్‌కు ఘన సన్మానం

**ఇల్లందు అర్బన్, జూన్ 28 ,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన పాత్రికేయుడు కొర్లపాటి శివకిరణ్‌ను ఆదివారం సుభాష్‌నగర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఇల్లందు డివిజన్ మహాసభలో ఘనంగా సన్మానించారు.జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి శివకిరణ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో స్వతంత్ర అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం అభినందనీయమన్నారు.ప్రజాప్రతినిధిగా ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే, పరిష్కారం కాని సమస్యలను పాత్రికేయునిగా వార్తల రూపంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు



జి.రమేష్, నాగచందు, కె.వి., గడ్డం వెంకటేశ్వర్లు, సుమంత్, పాషా, టీయూడబ్ల్యూజే-ఐజేయూ నూతన డివిజన్ అధ్యక్షుడు మాదాసు నర్సి, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రెడ్డి, కోశాధికారి నరేష్, వీరన్న, మహేందర్ రెడ్డి, ప్రశాంత్, కొత్త వెంకటేశ్వర్లు, సలీం, ఈనాడు రాజు, దేవిరెడ్డి, చారి, విజ్ఞాన్, పగడాల చందు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకోటాలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు...

- తైక్వాండోపై అవగాహన సదస్సు నిర్వహణ

**కొత్తగూడెం టౌన్, జూన్ 28 ప్రభాతవార్త:**





తైక్వాండో వంటి ఒలింపిక్ క్రీడలను అభ్యసించడం ద్వారా క్రీడాకోటాలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట శంకరయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మాస్టర్స్, తైక్వాండో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తైక్వాండో క్రీడ పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి తైక్వాండో వంటి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఎం.డి. మక్బుల్ హుస్సేన్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మరక్షణ, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి తైక్వాండో ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి శ్రీ పుట్ట శంకరయ్యని, జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఎం.డి. మక్బుల్ హుస్సేన్ ని భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో జనరల్ సెక్రటరీ ఎల్. రమేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సమీయుద్దీన్, ట్రెజరర్ ఎస్.కే. యాకూబ్ పాషా, అసోసియేషన్ సభ్యులు మల్లేష్, డి. శ్రీనివాస్, కన్నయ్య, వెంకటరమణ, మీరావాలి పాషా, దుర్గాప్రసాద్, మున్నా, రవికిరణ్, అనిల్, ఆర్. రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టర్, జూన్ 28 ప్రభాతవార్త:** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారి...

- నేటినుంచి అధికారుల రిలే నిరాహార దీక్షలు...

**రుద్రంపూర్, జూన్ 28 ప్రభాతవార్త:**



తమ సమస్యల పరిస్కారం కోసం సోమవారం నుండి అధికారుల రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నారు. సింగరేణి అధికారులు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి, పే అప్ గ్రడేషన్, పి.ఆర్.పి తదితర సమస్యలపై ప్రతిరోజు సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సమావేశమై నినాదాలు ఇవ్వడం జరిగింది. సింగరేణి అధికారుల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పే అప్ గ్రడేషన్, పి.ఆర్.పి. తదితర న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేణి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17, 19, 22 తేదీలలో భారీ ర్యాలీ, మహా ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయితే, ప్రతిరోజు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై సాయంత్రం హెడ్ ఆఫీస్ ముందు, మా అధికారులకు కోల్ ఇండియా అధికారులకు వర్తించే అన్ని సౌకర్యాలు మాకు కూడా వర్తింపజేయాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమాల అనంతరం కూడా సంబంధిత యాజమాన్యం, ప్రభుత్వ స్థాయిలో ఎలాంటి సానుకూల స్పందన లభించకపోవడం పట్ల అధికారుల్లో తీవ్ర ఆవేదన నెలకొంది. ఈ నేపథ్యంలో అధికారుల సమస్యలు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని, సోమవారం నుంచి సింగరేణి అన్ని ఏరియాలలో , సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు, అన్ని ఏరియాలలోని జిఎం ఆఫీస్ ల ముందు దీక్షలు చేస్తామని స్పష్టం చేసారు.

## ఎన్.ఐ.ఎస్ కోచ్‌గా గుర్తింపు పొందిన యువ కోచ్ ఉప్పుశెట్టి రాకేష్

**పాల్వంచ టౌన్,జూన్ 28,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలానికి చెందిన యువ బాస్కెట్‌బాల్ కోచ్ ఉప్పుశెట్టి రాకేష్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.ఐ.ఎస (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్) బాస్కెట్‌బాల్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసి అధికారిక ఎన్.ఐ.ఎస కోచ్ సర్టిఫికేషన్‌ను అందుకున్నారు.గత మూడు సంవత్సరాలుగా బాస్కెట్‌బాల్ కోచ్‌గా సేవలందిస్తున్న రాకేష్, బెంగళూరులోని ఎస్ఏఐ నేతాజీ సుభాస్ సదరన్ సెంటర్‌లో 2025 డిసెంబర్ నుంచి 2026 జనవరి వరకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కోర్సులో ఆధునిక కోచింగ్ పద్ధతులు, క్రీడా విజ్ఞానం,ఆటగాళ్ల నైపుణ్యాభివృద్ధి,శారీరక దృఢత్వం, ఫిట్‌నెస్ నిర్వహణ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ పొందారు.ప్రస్తుతం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం,బాస్కెట్ బాల్ క్రీడ అభివృద్ధికి కృషి చేయడం, ప్రతిభావంతులైన ఆటగాళ్లను తీర్చిదిద్దడం లక్ష ్యంగా రాకేష్ సేవలందిస్తున్నారు.ఈ సందర్భంగా క్రీడా రంగ ప్రముఖులు,సహచర కోచ్‌లు,క్రీడాభిమానులు ఆయనను అభినందించారు.ఉప్పుశెట్టి రాకేష్ సాధించిన ఈ ఘనత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్ది జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు..

**- పోలియో వ్యాక్సినేషన్ అందరూ సద్వినియోగం చేసుకోండి**

**రఘునాథపాలెం,ప్రభాతవార్త జూన్ 28:**



మండల కేంద్రంలోని నేలపట్ల గ్రామంలో పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం పూర్తి చేశారు సందర్భంగా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నేడు పల్స్ పోలియో



చుక్కల కార్యక్రమం ముమ్మురంగా సాగుతోందని ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, జిల్లాను పోలియో రహితంగా ఉంచడమే ధ్యేయంగా అధికారులు, వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లు మరియు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ల వద్ద చిన్న పిల్లలకు ఉచితంగా పోలియో చుక్కలు వేస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలను బూత్‌లకు తీసుకువచ్చి పోలియో చుక్కలు ఇస్తూ విజయవంతం చేశారుఅని ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తివిలీ సిబ్బంది ఉపేంద్ర ,ఆశ వర్కర్ సులోచన,అంగన్వాడీ పద్మ, మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలియో రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**- రెండో వార్డు సభ్యుడు గుండ్ల ముత్తయ్య**

**- రెండు చుక్కలు పోలియో పిల్లల బావితరాల భవిష్యత్తుకు పునాది వేస్తాయని అకాంక్ష**

**రఘునాథపాలెం,ప్రభాతవార్తజూన్ 28:**

వైద్య ఆరోగ్యశాఖ మరియు స్త్రీ శిశువు సంక్షేమ శాఖ ఆదర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని చిమ్మపూడి లో గ్రామంలో రెండవ వార్డ్ సభ్యుడు గుండ్ల ముత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిల్లలకి పోలియో చుక్కలు వేశారు. వార్డు సభ్యులు ముత్తయ్య మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసి పిల్లలు (నవజత శిశువు)నుంచి 5సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పకుండ పోలియో చుక్కలు వేవించాలని అన్నారు.ఈ రెండు చుక్కల పోలియో




పిల్లలకు ఆరోగ్యవంతమైన బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తాయని పేర్కొన్నారు.పోలియో రహిత తెలంగాణ రాష్ట్ర కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సి రెడ్డి తో పాటు మాజీ ఉపసర్పంచి గుత్తా వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సమస్యలపై సీఎం రేవంత్ బదులేమిటి..?

**- దగా పడ్డ రైతాంగం.. నలిగిపోతున్న సామాన్యుడు...**

**- పర్యటన వేళ పాలకుల వైఫల్యాలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం**



**ఖమ్మం జూన్ 28, ప్రభాతవార్త:**

జిల్లా పర్యటనకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, జిల్లాలోని పదకొండు అత్యవసర సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకుని మహిళల భద్రత వరకు ఏ ఒక్క అంశంలోనూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు.ప్రధానంగా ఖమ్మం వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం, మొక్కజొన్నను నిల్వ చేసుకునేందుకు తగినన్ని గోదాములు లేక రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని మండిపడ్డారు. మరోవైపు ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 19 వేల కోట్లతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పనులు ఎనభై శాతం పూర్తయినా, మిగిలిన పనులను గాలికి వదిలేశారని విమర్శించారు. కీలకమైన మంత్రులు జిల్లాలోనే ఉన్నా ప్రాజెక్టు పూర్తికాకపోవడం రైతులను వంచించడమేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కులో ఎకరాకు యాభై లక్షల పైగా బహిరంగ మార్కెట్ ధర ఉన్న 72 ఎకరాల భూమిని, స్థానిక మంత్రి అండతో ఏపీకి చెందిన ప్రైవేట్ సంస్థకు కేవలం 21 లక్షలకే కట్టబెట్టడం వెనుక ఉన్న భారీ అవినీతి బాగోతంపై సీఎం విచారణకు ఆదేశించాలని నిలదీశారు.పట్టణాల్లో మౌలిక వసతులు, ప్రకృతి విపత్తుల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోటేశ్వరరావు ఆరోపించారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారీ ఖమ్మం నగరాన్ని మున్నేరు వరదలు భయపెడుతున్నాయని, నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటడంతో బొక్కలగడ్డ, సారధినగర్ వంటి అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని గుర్తుచేశారు. దీనికి శాశ్వత పరిష్కారంగా మున్నేరుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణానికి దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు మంజూరైనా పనులు ఎందుకు నత్తనడకన సాగుతున్నాయో సీఎం సమాధానం చెప్పాలన్నారు. వేగంగా విస్తరిస్తున్న ఖమ్మం, మధిర పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ప్రతిపాదించిన వేలాది కోట్ల నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. మురుగు కాల్వల ఆక్రమణలతో నగరంలో ట్రాఫిక్ నరకప్రాయంగా మారిందని, మిషన్ భగీరథ నీరు అందక, పంపుల మరమ్మతుల కారణంగా వేసవిలో జనం రోడ్డెక్కుతున్నారని విమర్శించారు. పరిశ్రమలు, పర్యావరణపరంగానూ జిల్లాకు తీరని అన్యాయం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సత్తుపల్లి వద్ద ఉన్న సింగరేణి జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల కాలుష్యం వల్ల చుట్టుపక్కల ఐదు వేల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ఆమ్ల జలాల వల్ల భూగర్భ జలాల్లో క్రోమియం, ఆర్సెనిక్ లాంటి విషతుల్యాలు కలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అశాస్త్రీయ పేలుళ్ల ధాటికి స్థానిక కాలనీల్లో ఇళ్లు బీటలు వారాయని, ఈ వ్యవహారంపై జాతీయ హరిత ట్రిబ్యునల్ భారీ జరిమానా విధించినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్ దెబ్బతినడం, ముడిసరుకు ధరలు పెరగడంతో ఉమ్మడి జిల్లాలో గ్రానైట్ ఫ్యాక్టరీల్లో సగానికి పైగా మూతపడ్డాయని, దీనికి తోడు ఈ వే బిల్లుల పేరుతో దళారులు సృష్టించిన వంద కోట్ల రూపాయల పన్ను ఎగవేత కుంభకోణంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సామాజిక భద్రత, విద్యా రంగాల్లో నెలకొన్న దయనీయ పరిస్థితులను సైతం పత్రికా ప్రకటనలో ప్రధానంగా ప్రస్తావించారు. జిల్లాలోని 24 బీసీ గురుకులాల్లో 22 గురుకులాలు, హాస్టళ్లు కనీస వసతులు లేని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, మెస్ ఛార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులకు పురుగులు పట్టిన బియ్యం, కుళ్లిపోయిన కూరగాయలు వడ్డిస్తూ ఫుడ్ పాయిజన్‌కు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఖమ్మం శివారులోని వెలుగుమట్లలో దశాబ్దాలుగా ఉంటున్న పేదల ఇళ్లను రాత్రికి రాత్రే పోలీసు బందోబస్తుతో అధికారులు కూల్చివేయడం వెనుక బలమైన రాజకీయ, రియల్ ఎస్టేట్ శక్తుల హస్తం ఉందని ఆరోపించారు. చివరగా, ఖమ్మం నగరంలో పన్నెండేళ్ల మైనర్ బాలికపై మహ్మద్ గౌస్ అనే వ్యక్తి అత్యంత పాశవికంగా అత్యాచార యత్నానికి పాల్పడి, ఆమెను భవనం పైనుంచి కిందకు తోసేసిన దారుణ ఘటన జిల్లాలో క్షీ ణించిన శాంతిభద్రతలకు, మహిళా భద్రతా వైఫల్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్ని సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఖమ్మం పర్యటనలో ప్రజలకు స్పష్టమైన భరోసా కల్పించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.




## ప్రతిభావంతులకు విశ్వస్ఫూర్తి, విశ్వ కీర్తి అవార్డులు

**ప్రభాతవార్త గాంధీచౌక్ జూన్ 28:**




ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ లోని వర్తక సంఘం భవన్లో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 2026 విద్యా సంవత్సరానికి గాను టెన్త్ మరియు, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు విశ్వస్ఫూర్తి, విశ్వ కీర్తి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 98.16 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన నంచర్ల వేదవ్యాసు ను ఆయన తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు విద్యార్థు లు విద్యలో ప్రతిభతో పాటు ఉన్నత విలువలను అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పలువురు వక్తలు ఆకాంక్షి ంచారు. అత్యుత్తమ మార్కులు సాధించడంలో ప్రతిభ చూపిన 70 మందికి పైగా విద్యార్థులు ఈ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వేవా రాష్ట్ర, జిల్లా నాయకులు విద్యార్థులు వారి, తండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నాగండ్లదీపక్, యరగర్ల హనుమంతరావు

**రఘునాథపాలెం, ప్రభాతవార్త జూన్ 28:** మండల కేంద్రంలోని జి కే బంజర గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్, అంజిలు ఇటీవల నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు అందజేసిన ఖమ్మం అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఇంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఈ వేడుక జరగడం చాలా ఆనందకరంగా ఉందని, రఘునాథపాలెం మండలంలో ఏ కార్యక్రమం జరిగిన కన్నుల పండువలా ఉంటుందని మమ్మల్ని ఆహ్వానించి ఈ వేడుకలో భాగస్వామ్యం చేసినందుకు మీ అందరికి కృతజ్ఞతలు అని అన్నారు. అదే గ్రామంలో మరో కాంగ్రెస్ నాయకుడు మనమరాలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లాలు నాయక్, ఏఎంసీ డైరెక్టర్ భీమా నాయక్, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోసూరు ప్రసాద్ పాలకుర్తి నాగేశ్వరరావు కార్యదర్శి కోనేటి నారాయణ, 30,33,46,52 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ ఉదయ్ సాధేశంకర్, తుపాకుల మధు, తుమాటి మధు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో చుక్కలతో చిన్నారుల బంగారు భవిష్యత్తు

ఇల్లందు అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:



పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 22, 24వ వార్డుల పరిధిలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ శనిగారపు శృతితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఇప్పటికే సాధారణ టీకాల కార్యక్రమం (రెగ్యులర్ ఇమ్యునైజేషన్)లో భాగంగా పోలియో చుక్కలు వేయించుకున్న పిల్లలకు కూడా పల్స్ పోలియో రోజున అదనపు డోసు వేయించడం పూర్తిగా సురక్షితమని, ఇది చిన్నారులకు మరింత రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా వంద



శాతం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేశాయని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రయాణాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించేందుకు మొబైల్ బృందాలను నియమించినట్లు వెల్లడించారు. మొదటి రోజు ఏదైనా కారణంతో పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు తదుపరి రెండు రోజుల పాటు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పోలియో వ్యాధి ఒకసారి సోకితే జీవితాంతం వైకల్యానికి దారితీసే ప్రమాదం ఉందని, కేవలం రెండు చుక్కలతో ఆ ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అజ్మీర సక్కుబాయి, ఆలేటి సంధ్య, ఆశా కార్యకర్త చెదుపాక కరుణ, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రెండు చుక్కలు.. జీవితాంతం రక్షణ

**- విజయలక్ష్మి నగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారము**

ఇల్లందు అర్బన్, జూన్ 28, ప్రభాతవార్త:



మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ సర్పంచ్ ధనసారి స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో వ్యాధి నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితం, సురక్షిత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన గ్రామం - ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్య సాధనలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు రేపు ఇంటింటికీ వచ్చే ఆశా కార్యకర్తల ద్వారా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు, ఖాసీం రేణుక, ఏఎన్ఎంలు సునీత, సమ్మక్క, లలిత, ఆశా కార్యకర్తలు కౌసల్య, మల్లేశ్వరి, లలిత, నాగమణి, శ్రీకాంత్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదమే ఉత్తమ పరిష్కార మార్గం: డాక్టర్ కే టి జయకృష్ణ

ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 28:



దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదమే ఉత్తమ పరిష్కార మార్గమని డాక్టర్ కేటి జయకృష్ణ తెలియజేశారు. ప్రకృతి పద్ధతుల ఆధారంగా సమగ్ర వైద్య చికిత్స అందజేస్తున్నామని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జయకృష్ణన్ అన్నారు ఆదివారం ఖమ్మం బైపాస్ రోడ్ లోని ఆయుర్వేద హాస్పిటల్లో ఆయన ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఆయుర్వేద వైద్యం రంగంలో సుమారు 40 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ కేటి జయశంకర్ అనేకమంది రోగులకు విజయవంతంగా చికిత్స అందించిన అనుభవం కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుండి వచ్చిన రోగులను పరిశీలించి వైద్య సేవలు అందించారు ప్రముఖంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఆయనను సంప్రదించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వచ్చిన మానసిక వ్యాధిగ్రస్తులు, మరిపెడ బంగ్లాకు చెందిన వెన్నుపూసల కు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న రోగులు వరంగల్ ప్రాంతానికి చెందిన కీళ్ల వాతం, మరియు దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న వారు నరాలకు సంబంధించిన వ్యాధులు, మరియు వెరికోస్ సమస్యలతో బాధపడుతున్న తిరువూరు ప్రాంత ప్రజలు కు వైద్య సేవ అందించారు. ఈరోజు మొత్తం 24 మంది రోగులను డాక్టర్ కే టీ జయశంకర్ పరిశీలించారు ఆయుర్వేద మందులు మరియు పంచకర్మ చికిత్సల ద్వారా తక్కువ కాలంలోనే వ్యాధులు నియంత్రించే ఉపశమనం కలిగించవచ్చని ఆయన తెలిపారు. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా, వినియోగిస్తే వ్యాధులు తప్పకుండా నయం అవుతాయని ఆయన పేర్కొన్నారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మరిన్ని వివరాల కోసం తన ఫోన్ నెంబర్ ని 8019232990 సంప్రదించాలని డాక్టర్ గారు సూచించారు.

## ఈ నెల 30న మణుగూరు బంద్‌ను జయప్రదం చేయండి

**- మణుగూరు మండల అఖిలపక్ష పార్టీల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28:



మణుగూరు ఏరియా పీకే ఓసి2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే అప్పగించాలని, మణుగూరు ఓసి విస్తరణకు పర్మిషన్ వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఛలో మణుగూరుకి పేరిట ఈ నెల 30న మణుగూరు బంద్ నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో అఖిలపక్ష పార్టీల నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి సత్రపల్లి సాంబశివరావు, ఆర్. మధుసూదన్ రెడ్డి, మద్దెల భద్రయ్య లు మాట్లాడుతూ 1974లో ప్రారంభమైన మణుగూరు ఏరియా బొగ్గు గనులు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని, సింగరేణి మూలంగానే ఇక్కడ వ్యాపార, విద్యా సంస్థలు వృద్ధి చెందాయని వారు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత డిప్ సైడ్ బ్లాక్‌ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో బొగ్గు కొరత ఏర్పడి మణుగూరు మనుగడే ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిని కాపాడుకునేందుకు చేపట్టే ఈ బంద్ కార్యక్రమానికి మణుగూరు పట్టణ ప్రజలు, చాంబర్ ఆఫ్ కామర్స్, వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, ఎడారి రమేష్, సొందె కుటుంబరావు, ఎస్కే సర్వర్, ఎం.వి.రాంనరసయ్య, మేకల ఈశ్వర్, కొత్తపల్లి సీతారాములు, బొల్లం రాజు,హరి, వి. జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో నూతన సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 28:



మణుగూరు మండల కేంద్రంలోని సమితి సింగారం ఆర్టీసీ బస్ డిపో - ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల సందులో నూతనంగా ఏర్పాటు చేసిన వారపు సంత (అంగడి)ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారుల అవసరాల కోసం ఈ సంతను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానిక రైతులు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ముకోవడానికి, చిన్న వ్యాపారుల ఉపాధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. గతంలో సంత కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పి, ఇప్పుడు ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మండల , కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు 50 కేజీల బియ్యం వితరణ

గుండాల, జూన్ 28 ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముత్తాపురం గ్రామానికి చెందిన మోకాళ్ళ సురేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుడి కుటుంబం నిరుపేదలు కావడంతో సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) పార్టీ తరపున దశదినకర్మలకు 50 కేజీల బియ్యం ను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ముత్తాపురం ఉపసర్పంచ్ తాటి రమేష్, ముత్తాపురం గ్రామ కమిటీ తరపున వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ సూర్యనారాయణ, మోకాళ్ళ పోతయ్య, మోకాళ్ళ నాయనయ్య, కుంజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించనున్న మెగా రైతు మేళా రద్దు

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం జూన్ 28, ప్రభాతవార్త:** చింతకాని మండలం మత్కెపల్లి క్రాస్ రోడ్, జగన్నాధపురం గ్రామంలో నేడు 29న (సోమవారం) నిర్వహించనున్న రైతు మేళా కార్యక్రమం భారీ వర్షం కారణాన రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ నిర్వహణ విషయమై సోమవారం ఉదయం క్షేత్ర సందర్శన చేసి, సాధ్యాసాధ్యాల మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చుక్కల మందుకు చక్కని స్పందన..

*తల్లాడ జూన్ 27: ప్రభాతవార్త*

తల్లాడ మండలం లో చుక్కల మందుకు చక్కని స్పందన లభించింది శనివారం నాడే మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయగా మండల



కేంద్రంలో ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం తల్లాడలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మండల వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూష కార్యక్రమాన్ని ప్రారంభ్ని చ గా గ్రామాల్లో ఆయా సర్పంచులు ప్రారంభించారు మండలంలో పల్స్ పోలియో విజయవంతం కోసం 56 బూతులు విభజించి నాలుగు రూట్లను ఏర్పాటు చేశారు సాయంత్రం వరకు 26 53 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూష వెల్లడించారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాణిశ్రీ, హెచ్ వి.టి భద్రమ్మ, పిహెచ్ఎన్ ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు

## నిండు జీవితానికి రెండు చుక్కలే ప్రధానం

### సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, వైద్యాధికారి సాయికుమార్

*కూసుమంచి, జూన్ 28 (ప్రభాతవార్త) :*

నిండుజీవితానికి రెండు చుక్కలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయని మండల వైద్యాధికారి సాయికుమార్, కూసుమంచి సర్పంచ్ కొండ క్రిష్ణవేణి అన్నారు. ఆదివారం కూసుమంచి బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో 0నుంచి 5సంవత్సరాల వయసున్న చిన్నారులకు చుక్కలు వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు రెండు చుక్కలతో ముడి పడి ఉందన్నారు. పోలియో రహిత దేశంగా మార్పు సాధించాలంటే ముందు పోలియో రహిత గ్రామం తయారవ్వాలని, అలా ప్రతిగ్రామం పోలియోరహితంగా మారితే మండలం మారుతుందని, జిల్లా మారుతుందని, అన్ని జిల్లాలు మారితే తెలంగాణ రాష్ట్రం పోలియోరహిత రాష్ట్రంగా అవతరిస్తుందని అన్నారు. అప్పుడే దేశం పోలియో రహిత దేశంగా మారుతుందని తెలిపారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఈ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం విజయవంతం చేసేందుకు సిబ్బందిని సమాయత్తం చేశామన్నారు. వలస కార్మికుల పిల్లలు, సంచార జాతుల పిల్లలను ముందస్తుగా గుర్తించామని, వారందరికీ పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. ఈ రోజు బూత్ లలో చుక్కలు వేయించని పిల్లలకు సోమ, మంగళవారాలలో ఇంటింటి సర్వే చేపట్టి వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి, చెరుకుపల్లి వీరయ్య, వైద్యాధికారితో పాటు సీహెచ్వో వలీఉద్దీన్, సూపర్ వైజర్ కిరణ్ కుమార్, ఏఎన్ఎంలు సరళాదేవి, ధనలక్షి ్మ, హెల్త్ అసిస్టెంట్ రవిబాబు, ఆశాలు రజినీ కుమారి, విజయకుమారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు..

*తల్లాడ జూన్ 27 :ప్రభాతవార్త*

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు ఈనెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చింతకాని మండలం వస్తున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరి లక్షి ్మరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యేలు మట్టా రాగమై దయానంద్ కోరం కనకయ్యలను నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు

## పాత పద్ధతిలోనే ఎరువులను సరఫరా చేయాలి

*అశ్వారావుపేట టౌన్, జూన్ 28 ప్రభాతవార్త:*

యూరియా కోసం అమలు చేస్తున్న యాప్ నిబంధనలను తక్షణమే తొలగించి, పాత పద్ధతిలోనే నేరుగా ఎరువులను సరఫరా చేయాలని అ ఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం మండలంలోని కొత్త కావడిగుండ్ల గ్రామంలో కంగాల కన్నయ్య అధ్యక్షతన



జరిగిన సమావేశంలో మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కంగాల కల్లయ్యలు మాట్లాడుతూ యూరియా సరఫరా ప్రస్తుతం అమలులో ఉన్న యాప్ విధానం సాంకేతిక సమస్యలతో కూడుకున్నదని దీనివల్ల వృద్ధులు, సాంకేతిక పరిజ్ఞానం లేని చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాప్ నిబంధనలు రద్దు చేసి, రైతులకు సులభంగా ఎరువులు అందేలా చూడాలన్నారు. ఆకాల వర్షాలు, పెట్టుబడి వ్యయం పెరగడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే 'రైతు భరోసా' పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ గొంది లక్ష ్మణ్ రావు, భీముడు, జోగారావు, భీమరాజు, బుచ్చిరాజు, లక్ష ్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ళ లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలి

### అచ్యుతాపురం సర్పంచ్ సరిహద్దుల పోలయ్య

*అశ్వారావుపేట అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. స్థానిక పంచా యతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ సరిహద్దుల పోలయ్య హాజరై చిన్న పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు



వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పోలయ్య మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదేళ్లలోపు వయస్సు ఉన్న చిన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామంలో ఏ ఒక్క చిన్నారి పోలియో చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదనే లక్ష ్యంతో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎనఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలిపారు ఈ సందర్భంగా మంత్రి సీఎం పాల్గొని సభను విజయవంతం చేయాలని 30 తేదీన తల్లాడ మండలం నుండి జన సమీకరణ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, దొండేటి వీరారెడ్డి, తుమ్మలపల్లి రమేష్ ,ఎర్రా నరసింహారావు,పగడాల లచ్చిరెడ్డి ,గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి ,పాల్గొన్నారు






## దమ్మపేటలో పల్స్ పోలియో కార్యక్రమం

*దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల వ్యాప్తంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. స్థానిక బంజారా కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంను ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం నేటి నుండి జూలై 1 బుధవారం వరకు కొనసాగుతుందని, 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోలియో చుక్కలు మందు వేయించాలని సూచించారు. ఆదివారం పల్స్ పోలియో కేంద్రాలకు రాలేకపోయిన చిన్నారుల కోసం ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు నేరుగా ఇంటింటికీ వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ధర్మసోతు పద్మ, ఏఎనఎం సరిత, భోగం రమణ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డును పట్టించుకోని పాలకవర్గం

*దమ్మపేట, జూన్ 28 ప్రభాతవార్త:*

దమ్మపేట మేజర్ పంచాయతీలోని 13వ వార్డును పాలకవర్గం పట్టించుకోవడం లేదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు పందూరి వీం బాబు ఆరోపించారు. ఆదివారం ఓ



ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మల్లారం కాలనీలోని 13వ వార్డు నెంబర్ చుట్టం చూపులా నెలకు, రెండు నెలలకు వచ్చి కనిపించి ఏమైనా పనులు ఉన్నాయా అని అడిగి వెళ్ళిపో తున్నారని అన్నారు. దీంతో రోడ్లన్నీ భయంకరంగా పిచ్చిమొక్కలతో కాలనీ వాసులకు ఇబ్బందిగా మారాయన్నారు. సమస్యలపై సర్పంచ్, వార్డు నెంబర్‌కు తెలిపినా ఉపయోగం లేకుండా పోతుందన్నారు. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## అశ్వరావుపేటలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్, కూడలి, వైద్యశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల వద్ద అదే విధంగా ఏఎసఆర్ కాలనీ, 10వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సూచించారు. 10వ వార్డు కౌన్సిలర్ హరిబాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు. వైద్య సిబ్బంది జ్యోతి, విష్ణు, శాంత కుమారి ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్నారులను పోలియో వ్యాధి నుంచి శాశ్వతంగా రక్షి ంచేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## నిండు ప్రాణానికి... రెండు చుక్కలు...

### - పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త:**

ప్రమాద భరిత పోలియో మహమ్మారినినివారించడానికి చిన్నారి నిండు జీవితానికి రెండు చుక్కలువేయించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తల్లిదండ్రులకు సూచించారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని వైద్య శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జీరో టు ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయడం వల్ల భవిష్యత్తులో వారు పోలియో బారిన పడకుండా ఈ చుక్క లుఎంతగానోఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు పోవాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు, తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, కమిషనర్ కే నరసింహం, సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, హాస్పటల్ ఏరియా సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, గంగారం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్ అవినాష్,



వైద్యులు డాక్టర్ ఖాసిం, డాక్టర్ సాత్విక్, వైద్యాధికారిణి డాక్టర్ వసుమతి దేవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, పింగళి శామ్యూల్, మహమ్మద్ కమలపాషా, తదితర వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### - 98% పోలియో నమోదు..

సత్తుపల్లి మండలంలో జీరో నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 7,173 మంది నీ గుర్తించగా, ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో 51 బూతుల లను ఏర్పాటు చేయగా ఆరువేల మంది పిల్లలకు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పాల్గొని పోలియో చుక్కలు వేసిమండలంలో 98 శాతం నమోదు కాగా మిగతా వెయ్యి 173 మంది పిల్లలకు రెండు రోజులలో ఇంటింటికి తిరిగి వారికి కూడా వెయ్యనున్నట్లు గంగారం వైద్యాధికారి డాక్టర్ ఆర్ అవినాష్ తెలిపారు.




## ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ ఫారాల పంపిణీ

**కల్లూరు, జూన్ 28, ప్రభాతవార్త:**



ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షి ప్త సవరణ ప్రక్రియలో భాగంగా 104వ బూత్‌కు సంబంధించిన ఎస్ఐఆర్ (సర్ ) ఓటర్ ఫారాల పంపిణీ కార్యక్రమం ఆదివారం స్థానికంగా జరిగింది. 20వ వార్డు కౌన్సిలర్లుం ద్ద పుల్లారావు సమక్షంలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ సుపులేటి శ్రీలక్షి ్మ ఈ ఫారాలను అందజేశారు. 104వ బూత్ లెవెల్ ఏజెంట్ బొల్లం ఉపేందర్‌కు ఈ ఓటర్ ఫారాలను అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటు గుర్తింపు కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

### - పిల్లలకు పోలియో చుక్కలు వేసిన సర్పంచులు...

**సత్తుపల్లి జూన్ 28 ప్రభాతవార్త:**



జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు సత్తుపల్లి మండలం గంగారం గ్రామపంచాయతీ, పాకలగూడెం గ్రామపంచాయతీలలో, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పలు బూతులలో సర్పంచులు కాకర్ల రేవతి, ధారావతు సునీత కృష్ణ లు పాల్గొని 0, టు5, సంవత్సరాలలోపు చిన్న



పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భయంకరమైన పోలియో మహమ్మారి చిన్న పిల్లలు దరి చేరకుండా, చిన్నారి పిల్లలకు రెండు చుక్కలు వేసి పాల్గోలాలని వారు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలంటేచిన్నారి పిల్లలు విషయంలో ప్రభుత్వం కల్పించినఈ పోలియో రెండు చుక్కలు ప్రతి చిన్నారికి వేసి చిన్నారుల జీవితాలను కాపాడాలని సర్పంచులు కాకర్ల రేవతి , ధారావత్‌సునీత కృష్ణ లు గ్రామస్తులను,తల్లిదండ్రులనుకోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ చిన్నశెట్టి మాధవరావు , వార్డు మెంబర్లు కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సొసైటీ చైర్మన్ కీసర జన్మదిన వేడుకలు

**కల్లూరు, జూన్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా




జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపురం యూత్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేట్ ప్రోగ్రాం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో గొల్లమందల రవికాంత్, పిట్టల కాళిదాసు, మునిగంటి శీను, తాళ్లూరి మణికంఠ, మారబోయిన నాగరాజు, బండి గోపి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**పెనుబల్లి, జూన్ 28, ప్రభాతవార్త:**

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా దయానంద్ రాగమయి పిలుపునిచ్చారు. ఆదివారం పెనుబల్లి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా 0–5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో రహిత లక్ష్ ్యం - మన దేశం, మన బాధ్యత, నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అనే సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పెనుబల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల్లో ప్రయాణిస్తున్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే స్వయంగా బస్సులు ఎక్కి ప్రయాణిస్తున్న చిన్నారులకు తన చేతుల మీదుగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్సిలంకాసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం మొదటి రోజు పెనుబల్లి మండలంలోని 60 బూత్‌లలో వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. మండలంలో 0–5 సంవత్సరాల వయస్సు గల మొత్తం 4,648 మంది



పిల్లలు ఉండగా, వారిలో 4,376 మంది పిల్లలకు మొదటి రోజే పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. దీంతో మొదటి రోజునే 94.1 శాతం మంది అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు అందించినట్లు తెలిపారు. మిగిలిన పిల్లలకు ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలు వేయించి 100 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చివరగా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని వైద్యాధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి లంకాసాగర్ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### - 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి

**కొత్తగూడెం టౌన్, జూన్ 28 ప్రభాతవార్త:**

0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని 28 డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్షి ్మ కోరారు. డివిజన్ పరిధిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా కొత్తగూడెం



బస్టాండ్ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఒక్క చిన్నారి కూడా చుక్కలు వేయించుకుండా మిగిలిపోకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

## సిపిఐ ఎమ్మెల్యే అక్రమ అరెస్ట్‌కు ఖండన

**కల్లూరు, జూన్ 28, ప్రభాతవార్త:**

సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు ఇతర వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ కల్లూరు లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, కల్లూరు సిపిఐ మండల నాయకులు కొత్తపల్లి వెంకటనారాయ, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు పాల్గొని ఖండించారు. కల్లూరు లోని కార్మిక సంఘాలు ఏర్పాటుచేసిన సమావేశంలో పార్టీ బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు బలహీనవర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమన కాండ మానుకోవాలని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేసి పేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో



కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సర్ పేరుతో ఓట్ల దొంగలింపును అడ్డుకోండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు**

*నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త*

:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుందని, దాన్ని అడ్డుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సభలో ముఖ్య అతిథి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సామ్రాజ్యం వాద దేశాలు తమ స్వార్థం కోసం



యుద్ధాలు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయని ఆయన చెప్పారు. యుద్ధాల వలన అందరికీ నష్టమని శాంతి కావాలని ఆయన అన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు ప్రజల మధ్య చీలికలు పెడుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయుటలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైందని, సంక్షేమ పథకాలు అర్హుల అందరికీ అందే వరకు గ్రామాల్లో పోరాటాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. మార్క్సిస్ట్ మూల సూత్రాలు భారతదేశానికి అన్వయింపు అనే రెండవ క్లాసును సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య బోధించారు. అలాగే, ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ ఈ క్లాసులు మూడు రోజులపాటు జరుగుతాయని, ఈ క్లాసులకు డివిజన్ వ్యాప్తంగా మొదటిరోజు 250 మంది హాజరైనారని, ఇంకా రెండు రోజులపాటు ఈ క్లాసులు జరుగుతాయని చెప్పారు. ఈ మూడు రోజుల శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు వివరిస్తారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంద్ర ప్రసాద్, షేక్. బషీరుద్దీన్, ఊరడ సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను, మల్లెల సంవంతరావు, సిపిఎం మండల కార్యదర్శులు కే.వీ. రెడ్డి, తోటకూర రాజు, వడ్లమూడి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు పెండ్యాల సుమతి, బెల్లం లక్ష్మి ్మ, మంగతాయారు, పగిడికత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, పెరుమలపల్లి మోహన్ రావు, ఏటుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దాలి..

*కూసుమంచి, జూన్ 28 (ప్రభాతవార్త) :*

పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ లక్ష ్యమని బీజేపీ జిల్లానాయకులు, కూసుమంచి 8వవార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పోలియో బూత్ వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో అత్యంత భయంకరమైన వ్యాధి అని, పోలియో నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ చిన్నారులకు పోలియో చుక్కలు బాధ్యతగా వేయించి ప్రభుత్వ లక్ష ్యం నెరవేర్చాలన్నారు. ప్రతిఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజల మధ్యే ఉంటాం..

**సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**సౌత్‌సైడ్ బాప్టిస్ట్ చర్చిలో ఆత్మీయ సమావేశం..**

**అభివృద్ధిపై హామీలు**

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్ జూన్ 28:*

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే తమ లక్ష ్యమని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు కిషోర్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని సౌత్‌సైడ్ బాప్టిస్ట్ చర్చిలో స్థానిక ప్రజలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



నాయకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కిషోర్ తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకత్వం కాదని, ఎన్నికల అనంతరం కూడా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే బాధ్యతాయుతమైన పాలన అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజాసేవనే ధ్యేయంగా తీసుకుని ప్రతి వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 5వ వార్డు కౌన్సిలర్ బానోతు నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, తాను ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగానని, సౌత్‌సైడ్ బాప్టిస్ట్ చర్చితో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. చర్చి నిర్మాణానికి 25 సంవత్సరాలు పూర్తవడం ఆనందకరమైన విషయమన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తాను, ప్రజల ఆశీర్వాదంతో నేడు కౌన్సిలర్ హోదాలో అదే చర్చికి రావడం జీవితంలో మరపురాని సందర్భంగా అభివర్ణించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు చర్యలు చేపడుతున్నామని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో మంజూరు చేయించి పూర్తి చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుమన్, చర్చి ఫాదర్లు, చర్చి నిర్వాహకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో సమావేశానికి హాజరైన వారందరికీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం ద్వారా ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యల పరిష్కారానికి మరింత ప్రాధాన్యం ఇస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు.




## గుర్రాలపాడులో ఇంటింటికీ 'సర్' ఫారాలు

**ఓటర్లకు అందజేసిన కౌన్సిలర్ బుర్ర మహేష్**

**బీఎల్ఓ ఉండేటి జ్యోతితో కలిసి ప్రత్యేక డ్రైవ్**

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్*

ఓటరు జాబితా సవరణలో భాగంగా ఎదులాపురం మున్సిపాలిటీ 7వ వార్డు గుర్రాలపాడులో ఆదివారం సర్ కార్యక్రమం చేపట్టారు. వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, బీఎల్ఓ ఉండేటి జ్యోతితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు 'సర్' ఫారాలు అందజేశారు.

**ఉదయం నుంచే శ్రీకారం**

ఆదివారం ఉదయం 8 గంటల నుంచే కౌన్సిలర్ బుర్ర మహేష్, బీఎల్ఓ జ్యోతి గుర్రాలపాడులో పర్యటించారు. ఫారాలు ఎలా నింపాలో, ఏ పత్రాలు జత చేయాలో ప్రతి ఒక్కరికీ వివరించారు."ఒక్క ఓటూ మిస్ కావొద్దు" కౌన్సిలర్ మహేష్ ఈ సందర్భంగా కౌన్సిలర్ బుర్ర మహేష్



మాట్లాడుతూ,

**"ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది.**

మన వార్డులో 18 ఏళ్లు నిండిన యువత, కొత్తగా పెళ్లయి వచ్చిన ఆడపడుచులు, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కుటుంబాల పేర్లు ఓటరు జాబితాలో లేవు. ఒక్కరూ మిస్ కాకూడదనే ఉద్దేశంతో ఇంటింటికీ వెళ్లి ఫారాలు ఇస్తున్నాం. బీఎల్ఓ జ్యోతి చాలా చక్కగా సహకరిస్తున్నారు" అని తెలిపారు

**.బీఎల్ఓ జ్యోతి సేవలు భేష్**

బీఎల్ఓ ఉండేటి జ్యోతి సేవలు భేష్ అని కౌన్సిలర్ బుర్ర మహేష్ కొనియాడారు ఓటర్ల సహకారంతో వార్డులో 100!! ఓటరు నమోదు లక్ష ్యంగా పనిచేయడం మంచి పరిణామం అని అన్నారు చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లను తొలగిస్తుచాలన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తున్నారు" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, యువజన సంఘం నాయకులు, మహిళలు పాల్గొని కౌన్సిలర్, బీఎల్ఓ సేవలను అభినందించారు. వచ్చే ఆదివారం కూడా మిగిలిన వీధుల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని కౌన్సిలర్ మహేష్ వెల్లడించారు.

## పోలియో రహిత సమాజానికి అందరి సహకారం అవసరం

**గుర్రాలపాడు పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో**

**పాల్గొన్న 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్**

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త జూన్ 28*

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చపోలియో రహిత సమాజానికి అందరి సహకారం అవసరం

గుర్రాలపాడు పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్

ఖమ్మం రూరల్, ప్రభాత వార్త జూన్ 28

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా గుర్రాలపాడు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో దేశం గొప్ప విజయాన్ని సాధించినప్పటికీ అప్రమత్తతను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాఖ నిర్వహిస్తున్న ప్రజారోగ్య కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని ప్రతి ఇంటికి అవగాహన కల్పించి అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య సిబ్బందిని కౌన్సిలర్ బుర్ర మహేష్ అభినందించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన కోరారు.



# విద్యావేత్తలా..? దోపిడీదారులా..?

**- పాఠశాలల వార్షిక ఆదాయంలో పుస్తకాలదే సింహభాగం!**
**- బుక్ స్టాళ్లతో కుమ్మక్కై భారీ కమిషన్ల దందా?**
**- స్కూల్ చెప్పిన పుస్తకాల సెట్ కొనాల్సిందే.. విడిగా అమ్మకం లేదు!**
**- కంప్యూటర్ ల్యాబ్ లేకున్నా కంప్యూటర్ పుస్తకాలు తప్పనిసరి!**
**- రాజేష్ బుక్ స్టాల్‌లో అధిక ధరల వసూళ్లపై తల్లిదండ్రుల ఆరోపణలు**

ఇల్లందు, ప్రభాతవార్త:

విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల జేబులను ఖాళీ చేస్తున్నారనే విమర్శలు ఇల్లందులోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాళ్లపై తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నప్పటికీ, "ప్రత్యేక మెటీరియల్", "వర్క్ బుక్స్", "యాక్టివిటీ బుక్స్", "స్కిల్ డెవలప్‌మెంట్ మెటీరియల్" పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### పుస్తకాలే బంగారు గని..!

విద్యార్థుల అడ్మిషన్ల కంటే పుస్తకాల విక్రయాల ద్వారానే కొన్ని పాఠశాలలకు అధిక ఆదాయం వస్తోందనే విమర్శలు ఉన్నాయి. పుస్తకాల విక్రయాల ద్వారా వచ్చే కమిషన్లు పాఠశాలల వార్షిక ఆదాయంలో కీలక భాగంగా మారాయని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

### బుక్ స్టాళ్లతో కుమ్మక్కు..?

పాఠశాలలు ముందుగానే ఒకటి లేదా రెండు




బుక్ స్టాళ్లతో ఒప్పందాలు చేసుకుని, తల్లిదండ్రులను అక్కడికే పంపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. బుక్ స్టాళ్లు కూడా పాఠశాలల సూచన మేరకు ప్రత్యేక కిట్లను సిద్ధం చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో భారీ కమిషన్లు చేతులు మారుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### సెట్ కొనాల్సిందే... విడిగా పుస్తకాలు లేవు..!

విద్యార్థికి అవసరమైన ఒక్కటి లేదా రెండు పుస్తకాలే కావాలన్నా ఇవ్వకుండా, మొత్తం పుస్తకాల సెట్‌ను మాత్రమే కొనుగోలు చేయాలని బుక్ స్టాళ్లు చెబుతున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో అవసరం లేని పుస్తకాలకు కూడా డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ల్యాబ్ లేదు... కానీ కంప్యూటర్ పుస్తకం మాత్రం తప్పనిసరి

కొన్ని పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లేకపోయినా, కంప్యూటర్ సబ్జెక్టు పుస్తకాలు కొనాలని బలవంతం చేస్తున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. బోధనకు అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా పుస్తకాల పేరుతో డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీస్తున్నారు.

### రాజేష్ బుక్ స్టాల్‌పై ఆరోపణలు

ఇల్లందులోని రాజేష్ బుక్ స్టాల్‌లో కొన్ని పుస్తకాల సెట్‌లను అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ ధరలకు మించి వసూలు చేస్తున్నారంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ చూస్తుందా..?విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలలు ఏ బుక్ స్టాల్ నుంచి పుస్తకాలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేయరాదు. అలాగే అవసరం లేని పుస్తకాలను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం కూడా సరికాదు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలు కావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

### దర్యాప్తు జరిపితే అసలు నిజాలు బయటపడతాయా..?

పాఠశాలలు-బుక్ స్టాళ్ల మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలు, కమిషన్ల వ్యవహారం, పుస్తకాల ధరలు, బిల్లుల జారీ, అవసరం లేని పుస్తకాల విక్రయంపై విద్యాశాఖ, వినియోగదారుల హక్కుల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

తల్లిదండ్రుల డిమాండ్ విద్య పేరుతో జరుగుతున్న ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, పుస్తకాల ధరలను పారదర్శకంగా ప్రకటించాలని, అవసరమైన పుస్తకాలనే కొనుగోలు చేసే అవకాశం కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలు, బుక్ స్టాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి**

**సభ ప్రాంగణము, స్టాల్స్‌ని పరిశీలించిన మంత్రి తుమ్మల**

చింతకాని, ప్రభాతవార్త, జూన్ 28

చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డు ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు..జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పిడుగులు పడి, భీకర వర్షమైనా సభ జరుగుతుంది

**అవసరమైతే జర్మనీ హ్యాంగర్లు తీసుకొని వద్దాం**

**అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం..**

**రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్ల ను పరిశీలించిన మంత్రి పొంగులేటి**

చింతకాని, ప్రభాతవార్త జూన్ 28

పిడుగులు పడిన బీకరమైన వర్షం వచ్చిన వరదల పారిన రైతు ఆశీర్వాద సభ జరుగుతుందని...రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు మండలం పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో ఈనెల 30వ తేదీన మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు సభా



ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సమన్వయంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయవంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి





**జిల్లా కలెక్టర్ అంకిత్**

**పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

కొత్తగూడెం, జూన్ 28 ప్రభాతవార్త

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆదివారం పాల్వంచ మండలం ఇందిరా నగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు. ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులు, నిర్మాణ ప్రదేశాలు, ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక..ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాలి.

**మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కార్పోరేట్స్.**

**కార్పోరేట్స్ కు ఊడిగం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ.**

**మోడీ జేబు సంస్థలుగా మారిన రాజ్యాంగ వ్యవస్థలు.**

**కార్మిక..కర్షక ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలి.**

**సీపీఐ(యం) జిల్లా రాజకీయ అకడమిక్ సెల్ కన్వీనర్ బండారు రమేష్..**

*ఏన్కూరు,జూన్ 28, ప్రభాతవార్త:*

మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించాలని..భారత రాజ్యాంగ స్ఫూర్తిని..లౌకిక..ప్రజాస్వామ్య విలువలను పరి ర క్షి ంచేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాలని సీపీఐ(యం) జిల్లా రాజకీయ అకడమిక్ సెల్ కన్వీనర్ బండారు ర మేష్,జిల్లా అకాడమిక్ సెల్ బాధ్యులు బోడపట్ల రవీందర్ అన్నారు. సీపీఐ(యం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామంలోని మోతుకూరి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆదివారం ఉదయం "మతోన్మాదం ప్రతిఘటన" అంశాన్ని బోడపట్ల రవీందర్..మధ్యాహ్నం "ద్ర వ్య పెట్టుబడి.. సామ్రాజ్యవాదం" అంశాన్ని బండారు రమేష్ వివరించారు.ఈ సందర్భంగా రవీందర్..రమేష్ మా ట్లాడుతూ దేశంలో కార్పొరేట్ సంస్థలు తమ లాభాల కోసం మతోన్మాద రాజకీయాలను ప్రోత్స హిస్తున్నారని..మోడీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నాడని వారు విమర్శించారు. నిరుద్యోగం..ధరల పెరుగుదల..వ్యవసాయ సం క్షోభం..కార్మికుల సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మత రాజకీయాలను ప్రోత్స హిస్తున్నారని వారు వి మర్శించారు.కార్పోరేట్ సంస్థలు..మతోన్మాద శక్తుల మధ్య ఉన్న సంబంధం రాజ్యాంగం..ప్రజాస్వామ్యానికి ప్రమాద కరంగా మారిందని వారు హెచ్చరించారు.సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రికృతం అవుతుందని.. కార్పొరేట్ల సంప ద విపరీతంగా పెరిగిపోతోందని..ధనవంతులు మరీ ధనవంతులుగా..పేదలు మరింత పేదలుగా మారుతున్నార ని..రోజు రోజుకు సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారి పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశా రు.మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని..లౌకిక..ప్రజాస్వామ్య విలువలను పరిరక్షణ..ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలనీ వారు అన్నారు.పార్టీ కార్యకర్తలు రాజకీయం గా మరింత అవగాహనతో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలనీ వారు అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన లౌకిక ప్రజాస్వామ్య సమానత్వ విలువలను పరిరక్షి ంచడం ప్రతి పౌరుడి బాధ్యతని వారు అన్నారు.లౌకిక..ప్రజా స్వామ్య వాదులందరూ బీజేపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని వారు అన్నారు.రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవ హరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు తాళ్ల పల్లి కృష్ణ,సుంకర సుధాకర్,కొండబోయిన నాగేశ్వరరావు, ఏన్కూరు,కొణిజర్ల, సింగరేణి, వైరా రూరల్,కామేపల్లి మండలాల కార్యదర్శులు దొంతబోయిన నాగేశ్వరరావు,చెరుకుమల్లి కుటుంబరావు,కుందనపల్లి నరేంద్ర,బాణాల శ్రీనివాసరావు,అంబటి శ్రీనివాసరెడ్డి,పార్టీ నాయకులు ఏల్పుల రాములు,ఇటికల లెనిన్,కాలసాని సాయి, రేగళ్ల తి రుమలరావు,షేక్ జానీ,కాత్రేల బిక్షం,భూక్యా లచ్చు,డివిజన్ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు,శాఖ కా ర్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# అంగ వైకల్యాన్ని రూపుమాపడానికే పోలియో చుక్కలు.

**ఏన్కూరులో పల్స్ పోలియో కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్.**

**నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు.**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బాలకృష్ణ..నాగమణి**

*ఏన్కూరు,జూన్ 28, ప్రభాతవార్త :*

మన పిల్లల భవిష్యత్తు..మన చేతుల్లోనే ఉందని..అంగవైకల్యాన్ని రూపుమాపడానికే ప్రభుత్వం ప్రత్యేక పల్స్ పోలి యో కార్యక్రమం నిర్వహిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్ అన్నారు. ప ల్స్ పోలియో కార్యక్రమం 2026 సందర్భంగా మండల కేంద్రమైన ఏన్కూరు ప్రధాన సెంటర్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ని వైద్యాధికారులు..ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కేంద్రాన్ని గుగులోతు ల చ్చిరాం నాయక్ ప్రారంభించి..చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా గుగులోతు ల చ్చి రాంనాయక్ మాట్లాడుతూ..దేశ భవిష్యత్తుకు పునాదులైన చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్య త అని ఆయన పేర్కొన్నారు.పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆ యన పిలుపు నిచ్చారు.05 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆ యన కోరారు.పోలియో రహిత దేశంగా మార్చడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష ్యం మని ఆయన అన్నారు.వైద్య సిబ్బంది..ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కష్టపడి ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడాలని ఆ యన సూచించారు.అదే విధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నంద్యాల బాలకృష్ణ.. డాక్టర్ నాగమణి మాట్లాడుతూ.."నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" పోలియో రహిత సమాజమే మన దేశం మరియు మన బాధ్యత అని వారు వ్యాఖ్యానించారు.ప్రతి ఒక్కరు జీరో నుండి..ఐదు సంవత్సరాల లోపు చి న్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు వారు విజ్ఞప్తి చేశారు.పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే..ఇలాంటి బహుత్తర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తుందని వారు తెలిపారు.ఆరోగ్యవంత మైన బాల్యము..బంగారు భవిష్యత్తు మన బాధ్యత..ఆరోగ్యవంత మైన తెలంగాణ కోసం..పోలియో రహిత భారతదేశం కోసం..పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు.మండల వ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచములా నిలుస్తాయని వారు అన్నారు.చిన్నారుల ఆరోగ్య వంతమైన జీవితానికి..బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.ఆరోగ్యవంతమైన తెలంగాణ.. పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు.పోలియో రహి త సమాజ నిర్మాణం కోసం తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చు క్కలు వేయించాలని వారు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పోలియో బూతులను ఏర్పాటు చేయడంతో పాటు వైద్య సిబ్బంది.. ఆశా కార్యకర్తలు.. అంగన్వాడి సిబ్బంది.. నేరుగా ఇంటింటికి వెళ్లి అ ర్హులైన చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని వా రు పేర్కొన్నారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ మొబైల్ టీం తో కలిసి కొత్త మేడేపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ ఐదు సంవత్సరాలలోపు పిల్ల లందరికీ పోలియో చుక్కలు వే యడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది,కస్తూరి బా గాంధీ బాలికల కళాశాల మ ల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ శిక్షణ కోర్స్ ట్రైనింగ్ విద్యార్థినీలు,తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతిలో పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి

**తిమ్మారావుపేట గ్రామంలో సీపీయం పతాకాన్ని ఆవిష్కరణ.**

**సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.**

*ఏన్కూరు, జూన్ 28, ప్రభాతవార్త :*

భూ భారతి లో భాగంగా..సమగ్ర భూ సర్వే జరిపి కాస్తు ఆధారంగా పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయా లి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.మండల పరిధిలోని తిమ్మారా వు పేట ప్రధాన సెంటర్ లో సీపీయం పతాకాన్ని కాత్రాల బిక్షం ఎగుర వేశారు.ఈ సందర్భంగా సీపీయం మండల కా ర్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు



మాట్లాడుతూ..ధరణి స్థానం లో భూ భారతి చట్టం వచ్చిన భూ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని ఆయన అన్నారు.సమగ్ర భూ సర్వే జ రిపి భూమి సాగు ఆధారంగా పట్టాదారు..పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగు భూమికి నీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని ఆయన అన్నారు.సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు తొమ్మిది వేల కోట్ల రూపాయలు సవ రించిన అంచనాలు తయారు చేసిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం బడ్జెట్ లో మాత్రం 336 కోట్ల రూపా యలు మాత్రమే కేటాయింపులు చేసిందని ఆయన అన్నారు.సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు విడుదల చేయాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం దే శంలోని ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి వంద రోజులు పని గ్యారంటీ ఇచ్చిన..చట్టం మార్పులు చేసి కేంద్ర ప్రభు త్వం ఎంపిక చేసిన ఇష్టం అయిన ప్రాంతాల్లో మాత్రమే ఉపాధి హామీ పథకం అమలు చేయుటకు జూలై 1 వ తేదీ నుంచి అమలు చేస్తున్నారు అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంట కొనుగోలు పై కేంద్ర ప్రభుత్వం రేషన్ విధించడం ద్వారా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా లభించకుండా చే స్తుంది అని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మా త్రం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే మేరకు రాష్ట్రంలో కొనుగోలు చేస్తుంద అని..రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం చేయ డం సరికాదని ఆయన అన్నారు.ఎరువులు..పెట్రోల్.. డీజిల్ ధరలు పెరుగుదల వ్యవసాయం మీద తీవ్ర ప్రభావం చూపుతుంద అని ఆయన అన్నారు.గ్రామీణ ప్రజలు వ్యవసాయ రంగం రక్షణ కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చింద అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీ పీయం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి, కృష్ణ,తాళ్ళపల్లి కృష్ణ,సుంకర సు ధాకర్,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాణోతు బాలాజీ,సీ పీయం మండల కార్యదర్శులు కుందనపల్లి నరేంద్ర, అంబటి శ్రీనివాస్ రెడ్డి,బాణాల శ్రీనివాసరావు,గ్రామ కార్యదర్శి కలసాని సాయి,సీఐటీయు జిల్లా నాయకులు వెల్పు ల రాములు,రైతు సంఘం నాయకులు గుండా సత్యనారాయణ రెడ్డి,ఎస్ కె జానీ,రేగల తిరుమలరావు,మన్నేపల్లి పద్మా,లక్షి ్మ,వెంకట్రావమ్మ,మాజీ సర్పంచులు కొడేం బిక్షం,బండ్ల చిన్న జోగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ కు రావాలని బొట్టుపెట్టి ఇంటింటికి ప్రచారం

*నేలకొండపల్లి, జూన్ 28 ప్రభాతవార్త:*

ఈ నెల 30 న జగన్నాధపురం లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి ఆశ్వీరాధ సభ కు తరలిరావాలని ఐకేపీ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం నాచేపల్లి గ్రామం నందు గ్రామ దీపిక గుత్తికొండ రాణి విన్నూ తంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు ఆమె బొట్టు పెట్టి సభకు తరలిరావాలని ఆహ్వానించారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు అందించే పథకాలను వివరిస్తూ సభ ను విజయవంతం చేయాలని ఆమె కోరారు. సభ్యులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని సంఘాల ప్రతినిధులు సభ్యులను తీసకరావాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## పంచాయితీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**గ్రామ సర్పంచ్ సీసీ రహదారి పనులు ప్రారంభించిన సర్పంచ్**

*కారేపల్లి జూన్ 28(ప్రభాతవార్త*

మంగలి తండా పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ధారావత్ వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణి మండలం మంగలి తండా గ్రామ పంచాయితీలు మెయిన్ రోడ్డు నుండి రైతులు చేలకు వెళ్లే రహదారి మార్గంలో ఏర్పాటు చేయనున్న



రహదారి పనులు ఆదివారం గ్రామ సర్పంచ్ ధారావత్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఎన్ ఆర్ జి ఎస్ క్రింద మంజూరైన ఐదు లక్షల రూపాయలు లక్షల వ్యయంతో ఈ రహదారి ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నూతన కార్యాలయం పూర్తయ్యేలా మండల అధికారులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎంపీ నిధులతో పాటు పెండింగ్ లో ఉన్న అంతర్ రహదారి పనులు సీసీ రోడ్లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రధాన రహదారి మార్గాలతో పాటు మిగిలిపోయిన రహదారులు పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా రైతులు చేలకు వెళ్లే రహదారి మార్గం బీటీ రోడ్డు నిర్మాణం జరిగేలా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం జయకృష్ణ( కిట్టు) ఉప సర్పంచ్ బానోతు మలసూరు ఎర్ర నాగుల సామ్రాజ్యం వీరన్న బానోత్ శంకర్ తేజావత్ బీముడు తేజావత్ రమేష్ ధారావత్ కనకయ్య లాల్ సింగ్ పిల్లల మరి లక్ష్మణ్ తేజావత్ రఘుతదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రధాన ఎజెండా మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

**విశ్వనాధపల్లి గ్రామ సర్పంచ్ప్రహరీ గోడ పనులు ప్రారంభించిన సర్పంచ్**

*కారేపల్లి జూన్ 28 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నట్లు విశ్వనాధపల్లి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు అన్నారు.సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏర్పాటు చేయనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆదివారం సర్పంచ్ ఇస్లావత్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 10 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఈ ప్రహరీ గోడ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా పనిచేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల కతీతంగా అభివృద్ధి పనుల విషయంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పంచాయితీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజు చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్టు తెలిపారు. రహదారి మార్గాలపై వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు బొగ్గారపు ముఖర్జీ, చిన్న నాయక్, సుజాత, తాత ఉపేందర్ రావు, గ్రామస్తులు సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, వల్లభనేని ప్రభాకర్ రావు, వెంకట్, బొల్లు శ్రీను, కొత్త భద్రయ్య, పంచాయతీ సిబ్బంది హుస్సేన్, జాను తదితరులు పాల్గొన్నారు.



## మంచి కెమిస్ట్ మిత్రుడ్ని కోల్పోవడం బాధాకరం

**నివాళులర్పించిన కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు**

**అంతక్రియలకు భారీగా తరలివచ్చిన నేతలు,ప్రజలు**

*కారేపల్లి జూన్29: ప్రభాతవార్త*

సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో సుదీర్ఘకాలంగా ఉపేంద్ర మెడికల్ ఫ్యాన్స్ అండ్ జనరల్ స్టోర్స్ పేరుతో మందుల వ్యాపారం చేస్తున్న బుడిగ శ్రీను(43)అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహంపై కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు పూల మాలలు వేసి



ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఓదార్చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేరుపల్లి ప్రాంతంలో ఎంతోమందికి పరిచయస్తుడై అజాతశత్రువుగా అందరి మన్ననలు పొంది శ్రీను మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన లేని లోటు పూడ్చుడం సాధ్యం కాదన్నారు.ఆయన కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగే విధంగా భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షి ంచారు. నివాళులర్పి ంచిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,పేరుపల్లి సర్పంచ్ పద్మ వీరభద్రం, బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోతు మనిషా లక్షి ్మ మదన్లాల్,నాయకులు వాంకుడోత్ జగన్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,ఉన్నం వీరేందర్,తాత వెంకన్న, డొంకెన రవీందర్, గంగరబోయిన మురళి, కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఓరుగంటి రంగనాథ్,అనంతారపు వెంకటాచారి,సూర్యదేవర వెంకటేశ్వర్లు,వెంకట్ రెడ్డి, ఆమంచి బుచ్చిబాబు,వినోద్, పోలగాని శ్రీనివాస్,అజ్మీర నరేష్,మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

*వైరా టౌన్ జూన్ 28 (ప్రభాతవార్త)*

ఈనెల 30న చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వైరా మున్సి పల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రైతు ఆశీర్వాద సభ విజయవంతం చేయాలంటూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కట్ల సంతోష్ మాట్లాడుతూ రైతు కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది, అన్నదాతలకు అండగా ఉంది అని అన్నారు ,ప్రతి సంక్షేమ పథకాన్ని అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సారథ్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చింతకాని మండలం జగన్నాధపురం ఈనెల 30 న తరలి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభను విజయవంతం చేయాలని అన్నారు. లక్షలాదిగా ప్రజలు తరలిరానున్నారని ఆయన తెలిపారు. జగన్నాధపురం నుండి రైతు భరోసా నిధులను రైతులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాజీపేటలో భారీగా గంజాయి స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్ట్

*కాజిపేట్ మండల్ జూన్28(ప్రభాతవార్త)*

కాజీపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన పెట్రోలింగ్‌లో భారీగా గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 1 కేజీ 400 గ్రాముల ఎండు గంజాయిని, ఒక ఆటోను,రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఘటన వివరాలు,కాజీపేట ఉమెన్,సబ్ఇన్స్పెక్టర్,ఎస్.మోనిక తన సిబ్బందితో కలిసి కాజీపేట ఏరియాలో ప్రభుత్వ వాహనంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మధ్యాహ్నం 1:15 గంటల సమయంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు ప్లాస్టిక్ కవర్‌తో అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వారిని సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు.



**నిందితుల వివరాలు,**

బొల్ల.ప్రవీణ్ కుమార్(32)తండ్రి గణేష్, వృత్తి డైరీ ఫామ్, నివాసం కడిపికొండ, హన్మకొండ.

మొహమ్మద్ అఫ్జల్ పాషా (28)తండ్రి యాకూబ్ పాషా,వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం కాజీపేట. (మరో నిందితుడైన ఎండి.సల్మాన్ పరారీలో ఉన్నాడు)నేర నేపథ్యం పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో సెయింట్ జాన్ స్కూల్‌లో చదువుకున్నారని, ఆ సమయంలో గంజాయికి బానిసలయ్యారని తేలింది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మహారాష్ట్ర నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి,ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు,ఒప్పుకున్నారు.మహారాష్ట్ర నుంచి రూ.10,000/లకు కొనుగోలు చేసిన 1 కేజీ 400 గ్రాముల గంజాయిని కాజీపేట ప్రాంతంలో రూ. 70,000/లకు విక్రయించేందుకు ఆటో (నెంబర్, టి.ఎస్ 03యుడి 4914)లో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

1 కేజీ 400 గ్రాముల ఎండు గంజాయి(మార్కెట్ విలువ సుమారు రూ.70,000/)బజాజ్ ఆటో (నెంబర్ టీఎస్ 03యు.డి 4914)

**రెడ్మి 13 ప్రో ఒప్పో ఏ96 సెల్ ఫోన్లు.**

కేసు నమోదు కాజీపేట తహసిల్దార్ కార్యాలయ పంచుల సమక్షంలో గంజాయిని వేయింగ్ మిషన్ ద్వారా తూకం వేసి, నిబంధనల ప్రకారం సీజ్ చేశారు. నిందితులపై కాజీపేట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 164/26 అండర్ సెక్షన్ 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)()(బి), సెక్షన్ 27 ఆఫ్ ఎన్ డి)(పిఎస్ యాక్ట్ కింద ఎస్సై,బి.శివ కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.కాజీపేట,పోలీస్,హెచ్చరిక,గంజాయి కలిగి ఉండటం, రవాణా చేయడం, అమ్మడం లేదా తాగడం చట్టప్రకారం తీవ్రమైన నేరం. టువంటి,అసాంఘిక,కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన,చర్యలు తీసుకోబడతాయి.కాజీపేట పోలీస్ స్టేషన్.హౌస్ ఆఫీసర్,జె.శ్యాంసుందర్ హెచ్చరించారు

## కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,కెఆర్.నాగరాజు

**కాజిపేట్ మండల్ జూన్28(ప్రభాతవార్త**

)తెలంగాణలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పార్టీ శ్రేణులు సీరియస్‌గా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి,కేఆర్. నాగరాజు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం మడికొండలోని శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఖిసర్ఖి ప్రక్రియపై ఏజెంట్లకు ప్రత్యేక,శిక్షణ,శిబిరంలో,మాట్లాడుతూ.ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఆ హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు.సర్ఖి ప్రక్రియ గురించి పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా ప్రక్షాళన కోసం ఎన్యూమరేషన్ ప్రక్రియ భాగంగా బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరించాలన్నారు. గ్రామంలోని బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)అప్రమత్తంగా వ్యవహరి ంచాలని, ఆదేశించారు.ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను అందజేయడంతో పాటు వాటిని సక్రమంగా నింపడంలో సహకరించాలని,కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, అవసరమైన సహాయం అందించాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు స్వయంగా ఫారమ్‌లు నింపలేని వారికి ప్రత్యేక సహకారం అందించి ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని సూచించారు. ఈ యాప్ యొక్క పని తీరును నాయకులను వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రు పాషా,వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ ఆయుబ్,హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగా లవెంకట్రామిరెడ్డి,టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు,పార్లమెంట్ ఖిసర్ఖిఇంచార్జీ దుద్దిళ్ల శ్రీనివాస్,రాష్ట్ర జనరల్ సెక్రటరీ,రవళి రెడ్డి,హన్మకొండ జిల్లా యూత్ అధ్యక్షుడు,దిలీప్ రాజ్, కర్ర.హరీష్ రెడ్డి నియోజకవర్గ,జిల్లా,మండల, డివిజన్,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.